PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 266 | విజయవాడ, మంగళవారం 29 ఏప్రిల్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 29 April 2025 | Rs

గిరిజన ప్రత్యేక డిఎస్‌సికి ఆర్డినెన్స్

- వి శ్రీనివాసరావు డిమాండ్
- జిఓ నెంబరు 3ను పునరుద్ధరించాలి
- 2న ఏజెన్సీ బంద్‌కు సిపిఎం మద్దతు

2

బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రదానం

7,8లో

పేదల ఇళ్ల కూల్చివేతపై చర్యలు

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి విజ్ఞప్తి
- ఉండిలో జరుగుతున్న విధ్వంసాన్ని ఆపాలి
- ఆపకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన
- కోర్టు స్టే ఉన్న ఇళ్లనూ కూల్చివేశారు
- ఎమ్మెల్యే తానే ఇళ్లు కూల్చమన్నానని చెప్పడం అన్యాయం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉండి నియోజకవర్గంలో పేదల ఇళ్ల కూల్చివేతపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని వాటిని నిలువరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఒక ఎమ్మెల్యే తానే ఇళ్లను కూల్చివేయమన్నానని చెప్పినా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదని, ఇళ్లను కూల్చి వేయడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందా అదన్నా చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, కె సుబ్బరావమ్మతో కలిసి శ్రీనివాసరావు మాట్లాడారు. 15 రోజుల్లో మిగతా ఇళ్లను కూడా కూల్చేస్తామన్న రఘురామరాజును నియంత్రించాలని కోరారు. 40 ఏళ్లకు పైబడి పేదలు అక్కడే నివాసం ఉంటున్నారని, వారికి న్యాయం చేయాల్సిన ప్రభుత్వం అన్యాయంగా కూల్చివేయడం అప్రజాస్వామికమని తెలిపారు. కాలువ నీళ్లు కలుషితం అవుతున్నాయని, అందువల్లే కూల్చివేశామని చెబుతున్న మాటలో ఏమాత్రమూ నిజము లేదని, ఇళ్లు కూల్చివేసిన ప్రాంతంలో వెళుతున్న కాలువ అత్యంత శుభ్రంగా ఉందని పేర్కొన్నారు. కాలనీ ఎదురుకాలువ నీటిని ఎవరు కూడా పరీక్షించి నిర్ధారించలేదన్నారు. భూస్వాముల కోర్కెలపై ఎలా ఇళ్లు కూల్చివేస్తారని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు సైతం ప్రత్యామ్నాయ వసతి కల్పించకుండా పేదలను ఖాళీ చేయించొద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆక్వా చెరువుల్లో నుండి వెళ్లే డ్రెయిన్లు అత్యంత ప్రమాదకరమైన

మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

కాలుష్యాన్ని విడుదల చేస్తున్నాయని, యనమదుర్రు డ్రెయిన్ కాలుష్య కాసారంగా మారిందని తెలిపారు. వాటిని నిలువరించకుండా శాస్త్రీయ నిరూపణలు లేకుండా పేదలను అక్కడ నుండి తరిమేయడం అన్యాయమని చెప్పారు. పేదల ఇళ్ల డ్రెయినేజీ నీరు కలుస్తుందని భావిస్తే ప్రత్యేక డ్రెయినేజీ సదుపాయం కల్పించాలని, ప్రభుత్వం ఆ పని చేయలేదని తెలిపారు. పాలకోడేరులో 110 ఇళ్లు ఉంటే 65 మందికి వేరే ప్రాంతంలో స్థలాలు ఇచ్చారని, వాట్లో కొన్ని స్థలాలపై భూ యజమాని కోర్టును ఆశ్రయించారని, 45 మంది అసలు నిర్మించుకోలేదని అన్నారు. స్థలాలు ఇచ్చిన వారికి కూడా ఆర్థిక సహకారం అందించలేదన్నారు. 10 మంది మాత్రమే ఇళ్లు కట్టుకున్నారని, మిగిలిన వారు నిరాశ్రయుల య్యారన్నారు. ఇళ్లు నిర్మించి ఇవ్వాల్సిన ప్రభుత్వం ఆ పనిచేయకపోవడంతో ఇళ్లు కోల్పోయిన వారందరూ రోడ్లపైనే ఉంటున్నారని, సిపిఎం శిబిరంలో వారికి భోజన వసతి కల్పించామని పేర్కొన్నారు. ప్రజల ఆమోదంతో ఇళ్లు కూల్చివేశామని స్థానిక ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు చెబుతున్నారని, ఇళ్లు కోల్పోయిన వారందరూ ప్రజలు కాదా మిగతా 7లో

పారిశ్రామికోత్పత్తి పడక

నాలుగేళ్ల కనిష్టానికి పతనం • 2024-25లో 4 శాతానికి పరిమితం

తయారీ, మైనింగ్, విద్యుత్ రంగాల వెలవెల • మార్చిలోనూ 3 శాతమే

న్యూఢిల్లీ : భారత ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతోందన్న కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రగల్భాలకు వాస్తవ పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది. దేశ ప్రగతికి గీటురాయిగా భావించే పారిశ్రామిక రంగం ఉత్పత్తిలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. అధిక ధరలతో ప్రజల ఆదాయాలు సన్నగిల్లడంతో డిమాండ్ దెబ్బతింటోంది. ఫలితంగా కొనుగోళ్లు తగ్గి పారిశ్రామిక ఉత్పత్తి పడకేసింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపి) పెరుగుదల 4 శాతానికి పరిమితమయ్యింది. ఇది గడిచిన నాలుగేళ్లలో అత్యల్పం కావడం గమనార్హం. కేంద్ర గణాంకాల శాఖ (ఎన్‌ఎస్‌ఒ) సోమవారం ఐఐపి గణాంకాలను విడుదల చేసింది.

ఇందులో ప్రధాన రంగాలన్నీ ఉత్పత్తిలో వెనుకబడిపోయాయి. కోవిడ్ తర్వాత ఇదే తక్కువ వృద్ధి కావడం గమనార్హం. ఇంతక్రితం 2023-24లో ఐఐపి 5.9 శాతం పెరుగుదలను నమోదు చేసింది. 2022-23లో 5.1 శాతం, 2021-22లో 11.4 శాతం వృద్ధి చోటు చేసుకున్నాయి కరోనా సమయం 2020-21లో మైనస్ 8.4 శాతం ప్రతికూల వృద్ధిని చవిచూసింది. ఆ తర్వాత గతేడాది అత్యల్పంగా

పడిపోయింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ముఖ్యంగా తయారీ రంగం అత్యంత పేలవ ప్రదర్శన కనబర్చగా.. మైనింగ్, విద్యుత్ రంగాల ఉత్పత్తి పడకేసింది.

ప్రధాన రంగాల క్షీణత..

2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నెలలోనూ పారిశ్రామికోత్పత్తిలో పెద్ద పురోగతి కానరాలేదు. ఎన్‌ఎస్‌ఒ గణంకాల ప్రకారం.. మార్చి నెలలో ఐఐపి 3 శాతం పెరుగుదలతో సరిపెట్టుకుంది. 2024 మార్చిలోని 5.5 శాతంతో పోల్చితే దాదాపు సగానికి పడిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోని 2.7 శాతంతో పోల్చితే స్వల్పంగా పెరిగినప్పటికీ.. ఇది భారత దేశ ఆర్థిక వ్యవస్థకు ఏమాత్రం సరిపోదు. ఇదే సమయంలో గనుల రంగం 1.3 శాతం వృద్ధిని నమోదు చేయగా.. గడిచిన నెలలో ఏకంగా 0.4 శాతానికి పడకేసింది. విద్యుత్ రంగం గడిచిన మార్చిలో 6.3 శాతానికి పరిమితమయ్యింది. ఈ రంగం గతేడాది ఇదే నెలలో ఏకంగా 8.6 శాతం వృద్ధిని సాధించింది.

కొనలేకపోతున్నారు..

గడిచిన నెలలో వాహనాలు, గృహోపకరణాల లాంటి వినియమ వస్తువుల ఉత్పత్తి 6.6 శాతానికి మందగించింది. ఈ రంగం 2024 ఇదే నెలలో 9.5 శాతం వృద్ధిని సాధించింది. 2025 ఫిబ్రవరిలో మిషనరీ, వాహనాలు, ఫ్యాక్టరీ, ముడి సరుకులు తదితర మూలధన వస్తువుల విభాగం వృద్ధి 2.4 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం ఏడాది ఈ విభాగం ఉత్పత్తి 7 శాతం పెరిగింది. ఈ ఏడాది మార్చిలో కాస్మోటిక్స్, ఆహారం, పానీయాలు, ఇంధనం, వస్త్రాలు, పాదరక్షలు తదితర కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్ గూడ్స్ ఉత్పత్తి 4.7 శాతానికి పడిపోయింది. ఇలాంటి సాధారణ అవసరాలకు ఉపయోగించే వస్తువులను కూడా ప్రజలు కొనలేని స్థితికి తగ్గిపోతున్నారని స్పష్టం అవుతోంది. 2024 ఇదే నెలలో కన్స్యూమర్ నాన్ డ్యూరెబుల్స్ ఉత్పత్తి వృద్ధి 5.2 శాతంగా ఉంది. ఇదే నెలలో మౌలిక వసతులు, నిర్మాణ రంగం ఉత్పత్తుల వృద్ధి 8.8 శాతంగా ఉండగా.. 2025 ఫిబ్రవరిలో 7.4 శాతంగా నమోదయ్యింది. కలప, స్టీల్, గ్లాస్, విలువైన లోహాలతో చేసిన తుది వస్తువులకు సంబంధించిన ఇంటర్మీడియట్ గూడ్స్ ఉత్పత్తి 2.3 శాతానికి పడిపోయింది. ఈ విభాగం 2024 ఇదే నెలలో 6.1 శాతం పెరుగుదలను సాధించింది.

కుటిల యత్నాలను తిప్పికొడతాం

- ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం
- భద్రత మా బాధ్యత కాకున్నా... సిఎంగా విఫలమయ్యా : ఒమర్ ఆవేదన

7

ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టడం దారుణం
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

2

రాజధానిపై చట్టం చేస్తాం

- రెండోదశ పూలింగుపై రాజధాని రైతులకు సిఎం భరోసా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని అమరావతిపై చట్టం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. రాజధాని కోసం రెండోదశ పూలింగుకు వెళుతున్నా తొలిదశ ఇచ్చిన రైతులెవరూ భయపడాల్సిన పనిలేదని, అన్నీ తాను చూసుకుంటానని అన్నారు. రాజధాని ప్రాంత రైతులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమయంలో రైతుల అభిప్రాయాలను సిఎం అడిగి తెలుసుకున్నారు. పూలింగుకు ఇచ్చిన భూములకు విలువ ఉండదేమోననే భయం ఉందని, భవిష్యత్‌లో ఇబ్బందులు లేకుండా రాజధాని అమరావతి అని చట్టం చేయించాలనీ రైతులు కోరారు. అసైన్డ్ భూముల రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంటులో స్వల్ప మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు. వేర్వేరు భూములపై ఉన్న సిట్ విచారణ పూర్తి చేయాలని కోరారు. పూలింగుకు గుర్తుగా ఏమైనా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని సభ ఏర్పాట్లు,

రిటర్నబుల్ ప్లాట్ల అభివృద్ధి కాంట్రాక్టులు అంశంపైనా రైతులతో సిఎం మాట్లాడారు. రైతులు చెప్పింది విన్న సిఎం చంద్రబాబు మాట్లాడుతూ.. అమరావతిని రాజధానిగా చట్టబద్ధం చేసే అంశంపై వెంటనే చర్యలు తీసుకుంటామని చెప్పారు. విభజన చట్టం ప్రకారం పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉందని, అందువల్లే కొత్త రాజధాని అంశాన్ని చట్టం చేయించలేకపోయామని అన్నారు. గడువు తీరిన నేపథ్యంలో వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు. రాజధాని అభివృద్ధి విషయంలో ఎవరూ భయపడాల్సిన పనిలేదని, తాను భరోసా ఇస్తున్నానని అన్నారు.

ప్రస్తుతం ఉన్న రాజధానిలో ప్రభుత్వ కార్యాలయాలన్నీ వస్తాయని, పరిశ్రమలు రాకపోతే ప్రజలు రారని అన్నారు. కొత్తగా పూలింగుకు వెళ్లబోయే ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలోకి ప్రజలు వస్తారని, అభివృద్ధి ఉంటుందని తెలిపారు. అలా రాకపోతే ఇక్కడ పంచాయతీగానో, మున్సిపాలిటీగానో మిగిలిపోతుందని, అభివృద్ధి సాధ్యం కాదనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. దీన్ని దృష్టిలో పెట్టుకునే రాజధాని అభివృద్ధికి మార్గాలను అన్వేషిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే లేఅవుట్ల అభివృద్ధికి టెండర్లు ఇచ్చామని, కాంట్రాక్టర్లు పనులు మొదలుపెడుతున్నారని, రైతులు కూడా బాధ్యతగా వ్యవహరించి పనులు చేయించుకోవాలని సూచించారు. అభివృద్ధి జరిగితేనే అమ్మకాలు, కొనుగోళ్లు జరిగి భూమి విలువ పెరుగుతుందని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని, నమ్మకం ఉంచాలని కోరారు. ఉన్న రాజధాని అభివృద్ధి చెందాలన్నా ఎయిర్‌పోర్టు అవసరం ఉందని, ఇక్కడకు మిగతా 7లో

పిఎస్‌ఆర్‌ను విచారించిన సిఐడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పిఎస్‌ఆర్ ఆంజనేయులును సిఐడి అధికారులు పెనమలూరు కార్యాలయంలో సోమవారం విచారించారు. న్యాయవాది సమక్షంలో విచారణ చేపట్టారు. మూడు రోజుల కస్టడీకి తీసుకున్న సిఐడి ఆదివారం అనారోగ్య కారణంగా పిఎస్‌ఆర్‌ను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్యసేవలందించారు. దీంతో తొలిరోజు విచారణ సాగలేదు. విచారణలో అధికారులు అడిగిన పలు ప్రశ్నలకు గుర్తులేదు, తనకేమీ తెలియదనే సమాధానం, కొన్ని ప్రశ్నలకు ముక్తసరిగా సమాధానాలు చెప్పినట్లు సమాచారం. మంగళవారం కూడా విచారణ కొనసాగనుంది.

కంటైనర్ కిందకు దూసుకెళ్లిన కారు

- ఐదుగురు దుర్మరణం

ప్రజాశక్తి- రామచంద్రాపురం (పాకాల)

తిరుపతి జిల్లా పాకాల మండలం నేంద్రగుంట సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిరుపతి నుంచి వెళ్తున్న కారు ముందు వెళ్తున్న కంటైనర్‌ను ఢీకొనడంతో ఐదుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. పాకాల పోలీసుల కథనం ప్రకారం... జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ నుంచి కొరియర్ లోడ్ కంటైనర్ బెంగళూరుకు వెళ్తోంది. తమిళనాడుకు చెందిన యాత్రికులు తిరుమల దర్శనం అనంతరం కారులో తిరిగి వెళుతున్నారు. కోనప్పరెడ్డిపల్లి వద్ద పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిలో వేరే వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయి ముందు వెళ్తున్న కంటైనర్‌ను వెనుక నుంచి వీరి కారు బలంగా ఢీకొంది. దీంతో, కంటైనర్ కింద కారు ఇరుక్కుపోయి తుక్కుతుక్కు అయింది. దీంతో, కారులోని త్యాగరాజన్ (42), విజయలక్ష్మి (50), సాహన బిఎస్, (34), రజని ఎస్ఆర్ (27), ఆర్.లేఖిన్ గౌడ (11), అక్కడికక్కడే మృతి చెందారు. క్రిస్విన్, గీతమ్మ తీవ్రంగా గాయపడ్డారు. మృతదేహాలను తిరుపతిలోని రుయా మార్చురీకి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలాన్ని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్‌పి హర్షవర్ధన్ రాజు సందర్శించి సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులను, పాకాల పోలీసులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించడానికి చర్యలు తీసుకున్నట్టు వారు చెప్పారు.

కంటైనర్ కిందకు దూసుకెళ్లి నుజ్జయిన కారు

పినరయి నివాసం, కార్యాలయానికి బాంబు బెదిరింపులు

రాజ్‌భవన్ సహా కేరళలోని కీలక ప్రదేశాలకు కూడా...

తిరువనంతపురం : కేరళ రాజ్‌భవన్‌కు, ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధికార నివాసానికి, పలు ప్రభుత్వ కార్యాలయాలకు, కొచ్చిలోని నెడుంబస్సెరి అంతర్జాతీయ విమానాశ్రయానికి సోమవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. వాటన్నింటినీ ఉత్తుత్తి బెదిరింపులేనని పోలీసులు నిర్ధారించారు. రాజ్‌భవన్‌లో, ముఖ్యమంత్రి నివాసమైన క్లిఫ్ భవన్‌లో, విమానాశ్రయంలో బాంబులు అమర్చినట్లు ఈ-మెయిల్స్ వచ్చాయి. ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర రవాణా కమిషనర్ కార్యాలయానికి కూడా ఈ-మెయిల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. దీంతో పోలీసులు రాష్ట్ర సచివాలయం సహా అన్ని ప్రదేశాలలో తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వస్తువులేవీ లేవని తేల్చారు.

ఎయిర్‌పోర్టుకూ బెదిరింపులు

ఎయిర్‌పోర్టులో ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాలను అమర్చినట్లు తమకు సమాచారం అందించారని నెడుంబస్సెరి విమానాశ్రయ అధికారులు తెలిపారు. రాష్ట్ర పోలీసులతో పాటు సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది కూడా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.

సిఐఎస్‌ఎఫ్ సిబ్బంది విమానాశ్రయ టెర్మినల్స్‌లో విధ్వంస నిరోధక చర్యలు చేపట్టగా రాష్ట్ర పోలీసులు పరిసర ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. దక్షిణాది ప్రాంతాలకు వెళ్లే విమానాలకు ఎయిర్‌లైన్స్ భద్రతను పెంచింది. తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా ఆదివారం ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఇటీవలి కాలంలో రాష్ట్రంలోని పలు కీలక సంస్థలను ఇలాంటి తప్పుడు బెదిరింపులతో దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు.

రాజ్యసభ బిజెపి అభ్యర్థిగా 'పాకా'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బిజెపి రాజ్యసభ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ పాకా వెంకట సత్యనారాయణను బిజెపి జాతీయ కమిటీ సోమవారం ప్రకటించింది. వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి రాజ్యసభకు రాజీనామా చేయడంతో ఏర్పడిన ఖాళీకి ఈయనను ఆ పార్టీ అభ్యర్థిగా ప్రకటించింది. రాష్ట్రం నుంచి తొలుత మందకృష్ణ మాదిగ, బిజెపి తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నామలై పేర్లను బిజెపి అధిష్టానం పరిశీలించినప్పటికీ చివరికి పాకా వెంకట సత్యనారాయణవైపు మొగ్గుచూపింది. ఈయన 1976లో ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. భీమవరం అసెంబ్లీ కన్వీనరుగా, ఎగ్జిక్యూటివ్ మెంబరుగా, నరసాపురం పార్లమెంట్ కన్వీనరుగా పలు పదవులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 29న మధ్యాహ్నం 3 గంటలకు ఆయన నామినేషన్ వేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

విశాఖ మేయర్‌గా పీలా శ్రీనివాసరావు

- గుంటూరుకు కోవెలమూడి రవీంద్ర
- ఇద్దరూ టిడిపికి చెందిన వారే

ప్రజాశక్తి- యంత్రాంగం

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) నూతన మేయర్‌గా పీలా శ్రీనివాసరావు, గుంటూరు నగర పాలక సంస్థ నూతన మేయర్‌గా కోవెలమూడి రవీంద్ర ఎన్నికయ్యారు. వీరిద్దరూ టిడిపికి చెందిన వారే. ఈ రెండు కార్పొరేషన్లో గతంలో వైసిపికి చెందిన వారు మేయర్లుగా ఉండేవారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారాక కొంతమంది వైసిపి వారు పార్టీలు మారారు. దీంతో, వైసిపి బలం తగ్గిపోయింది. ఇద్దరు మేయర్లపై పెట్టిన అవిశ్వాస తీర్మానాలకు ఆమోదం లభించడంతో కొత్త మేయర్ల ఎన్నిక సోమవారం జరిగింది. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ ఎన్నికపై ప్రత్యేక సమావేశాన్ని ప్రిసైడింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ ఏర్పాటు చేశారు. టిడిపి కూటమి తరపున బిసి జనరల్ కోటాలో మేయర్ అభ్యర్థిగా పీలా శ్రీనివాసరావు ఒక్కరే నామినేషన్ వేసి బి-ఫారం అందజేశారు. ఆయనను జనసేన తరపున ఎక్స్ అఫిషియో సభ్యులు విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఎన్‌డిఎ తరపున బిజెపి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బలపరిచారు. మేయర్ ఎన్నికకు 56 మంది సభ్యులు హాజరు కావాల్సి ఉండగాచ 67 మంది హాజయ్యారు. కోరం సరిపోవడంతో మేయర్ ఎన్నికను ప్రిసైడింగ్ ఆఫీసర్ నిర్వహించారు. ఈ సమావేశానికి వైసిపి సభ్యులెవరూ హాజరు కాలేదు. ఒకే నామినేషన్ రావడంతో పీలా శ్రీనివాసరావు మేయర్‌గా ఎన్నికైనట్టు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. ధ్రువీకరణ పత్రం అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతన మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ తనకు దక్కిన పదవిని ప్రజా సేవకు ఉపయోగిస్తానన్నారు. మేయర్ పీఠాన్ని టిడిపి కూటమి సొంతం చేసుకోవడంతో పలుచోట్ల ఆ పార్టీల కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. కాగా, ఈ కార్పొరేషన్లో 98 వార్డులు ఉన్నాయి. అప్పట్లో జరిగిన ఎన్నికల్లో వైసిపి తరపున 58 మంది కార్పొరేటర్లగా గెలుపొందారు. టిడిపి 30 డివిజన్లను, జనసేన నాలుగు డివిజన్లను, సిపిఎం, సిపిఐ, బిజెపి ఒక్కో డివిజన్లలో విజయం సాధించాయి. మూడు డివిజన్లను ఇండిపెండెంటు కైవసం చేరుకున్నారు. మేయర్‌గా, డిప్యూటీ మేయర్‌గా వైసిపికి చెందినే వారే అప్పట్లో ఎన్నికయ్యారు. ఆ తర్వాత రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దఫదఫాలుగా ఇండిపెండెంట్లసహా 33 మంది వైసిపి కార్పొరేటర్లు టిడిపి, జనసేన పార్టీల్లో చేరిపోయారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యేల బలం కూడా టిడిపికి తోడైంది. దీంతో, వైసిపికి చెందిన మేయర్‌పైనా, డిప్యూటీ మేజర్‌పైనా టిడిపి కూటమి అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టి వారిని పదవీ చ్యుతులను చేసింది. టిడిపి కార్పొరేటర్ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ గత అసెంబ్లీ ఎన్నికల్లోఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన కార్పొరేటర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో 97 మంది కార్పొరేటర్లు మాత్రమే ఉన్నారు. ప్రస్తుతం టిడిపి కూటమికి 11 మంది, వైసిపికి ముగ్గురు ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. మేయర్ ఉప ఎన్నికకు పార్టీ మారిన వారు తప్ప మిగిలిన వైసిపి కార్పొరేర్లు హాజరు కాలేదు.

పీలా శ్రీనివాసరావు

కోవెలమూడి రవీంద్ర

ఏడు ఓట్ల ఆధిక్యతతో టిడిపికి గుంటూరు మేయర్ పదవి

గుంటూరు నగర మేయర్‌గా టిడిపి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర ఏడు ఓట్ల మిగతా 7లో

ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

- మావోయిస్టులతో చర్చలు జరపాలి
- ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టడం దారుణం
- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వ బలగాలు మావోయిస్టులపై హత్యా కాండ సాగించడాన్ని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు తీవ్రంగా ఖండించారు. ఆ ఆపరేషన్‌ను వెంటనే ఆపాలని కేంద్రప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ప్రతినిధులను చర్చలకు పిలవాలని సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు జ్యోతితో కలిసి ఆయన మాట్లాడారు. మావోయిస్టు పార్టీని అంతం చేసేందుకు ఛత్తీస్‌గఢ్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో బలగాలను మోహరిస్తున్నట్టు కేంద్రం ప్రకటించిందని గుర్తుచేశారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా చివరి మావోయిస్టును చంపేదాకా విశ్రమించబోమని మాట్లాడటం ప్రజాస్వామిక దేశంలో అత్యంత అభ్యంతకర విషయమని తెలిపారు. సైన్యాన్ని తమ సొంత ఆస్తిగా ఆయన మాట్లాడటాన్ని ఖండించారు. చర్చలకు పిలవాలని మావోయిస్టు పార్టీ ప్రతినిధులు అడుగుతుంటే వారిని గౌరవించి పిలువకుండా తుదిముట్టించేదాకా వదలబోమనటం దుర్మార్గమని విమర్శించారు.

ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్ అడవుల్లో ఆదివాసీలను నిర్మూలించే పద్ధతిని మోడీ సర్కారు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

కొనసాగిస్తున్నదన్నారు. అది సాయుధలైన మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య జరుగున్న యుద్ధంలా లేదనీ, బలగాలు అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేసి వారిని అడవుల నుంచి వెళ్లగొట్టేలా ఉందని చెప్పారు. అక్కడ మానవ, ఆదివాసీ, గిరిజన హక్కుల హరణ జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతంలోని విలువైన ఖనిజ సంపదను స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర దాని వెనుక ఉన్నదని విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో తెలంగాణలోని రెండు మండలాలు కూడా ఉన్నాయని తెలిపారు. భారత్ సమ్మిట్‌లో సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, ఆదివాసీ, గిరిజన హక్కులపై కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లు చేస్తే సరిపోదనీ, ఆదివాసీలపై జరుగుతున్నదాడిని ఆపేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి నిర్దిష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 370 పేజీల ఎన్‌డిఎస్‌ఎ నివేదిక తీవ్రమైన లోపాలను, పలు కీలక అంశాలను ఎత్తిచూపిందన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాసిరకం నిర్మాణం, డిపిఆర్ ఆమోదం లభించకుండానే పనులు చేయడం, మట్టి నమూనా టెస్టులు చేయకపోవడం, డిజైన్లలో మార్పులు, తదితర లోపాలను నివేదిక బయటపెట్టిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి దానిపై సమగ్రంగా చర్చించాలని ఆయన కోరారు. ఆ మూడు బ్యారేజీలు ఎంత వరకు అక్కరకువస్తాయి? మరమ్మతులు చేస్తే అక్కరకు వస్తాయా? సాధ్యాసాధ్యాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.

డీలిమిటేషన్‌తో దక్షిణాదికి నష్టం

జనాభా ప్రాతిపదిక డీలిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలతో పాటు పంజాబ్, పలు రాష్ట్రాలు నష్టపోయే ప్రమాదం ఉందనీ, అందుకే ఆయా ప్రాంతాల్లో దీనిపై వ్యతిరేకత వస్తోందని రాఘవులు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

జనాభా నియంత్రణను విజయవంతంగా చేపట్టిన రాష్ట్రాలకు నేరం చేసినట్టుగా సీట్లు తగ్గించడం తగదన్నారు. అదే సమయంలో జనాభా విపరీతంగా పెరిగిన బీజేపీ పాలిత యూపీ, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సీట్లు పెరుగుతాయనీ, డీలిమిటేషన్ వెనుక బీజేపీ రాజకీయ లబ్ది ఉందని విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో ఇప్పుడున్న ఎంపీ సీట్ల నిష్పత్తి ప్రకారమే సీట్లు పెంచాలని డిమాండ్ చేశారు.

పునర్నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి

- కూటమి నేతలతో సిఎం టెలీకాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని పున:నిర్మాణ పనులతో అభివృద్ధికి మళ్లీ ఊపిరి పోసుకుంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాజధాని అమరావతి తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పారు. మే 2న రాజధాని పనుల పున:ప్రారంభానికి రాష్ట్రానికి వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఘనస్వాగతం పలకడంతోపాటు సభను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటనపై కూటమి పార్టీల (టిడిపి, బిజెపి, జనసేన) ముఖ్యనేతలతో సిఎం చంద్రబాబు సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. అన్ని ప్రాంతాలనూ సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. రాజధాని నిర్మాణానికి స్వచ్ఛంధంగా భూములిచ్చిన రైతులకు రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నామని తెలిపారు.

వచ్చే నెలలో అన్నదాత

వచ్చే నెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్‌ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేంద్రం కేటాయించిందని వివరించారు. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్‌సి వర్గీకరణ, అన్న క్యాంటీన్లు, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించంతోపాటు డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేశామని తెలిపారు.

వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్

రాబోయే రోజుల్లో 175 నియోజకవర్గాల్లోనూ ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటుచేసి వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ సాకారం దిశగా అడుగులు వేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా త్వరలోనే 42 నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుడతామని చెప్పారు.

రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. విశాఖను ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. రాయలసీమను డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, డ్రోన్, శాటిలైట్ లాంచింగ్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.

అనంతపురంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్

ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎ నిధులను పునరుద్ధరించాలి

- ఆర్‌డిటికి మద్దతుగా సమావేశాలు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉమ్మడి అనంతపురం జిల్లా వాసులకు సేవలందిస్తూ ప్రజల్లో భాగస్వామి అయిన ఆర్‌డిటికి మద్దతు పెరుగుతోంది. ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎ నిధులు రాకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలిపేయడంపై పలు పార్టీలు, ప్రజాసంఘాలు, ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తమవుతోంది. 'సేవ్ ఆర్‌డిటి' పేరుతో జిల్లా పరిషత్ కార్యాలయం హాలులో సిపిఐ ఆధ్వర్యాన అఖిలపక్ష పార్టీల సమావేశం సోమవారం జరిగింది. మరోవైపు ప్యారడైజ్ ఫంక్షన్ హాలులో సిసిసి చైర్మన్ షకీల్ షఫి ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేశారు. జడ్‌పి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి అనంతపురం, హిందూపురం ఎంపిలు అంబికా లక్ష్మీనారాయణ, బికె.పార్థసారథి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప తదితరులు హాజరయ్యారు. ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్‌లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, క్రిసెంట్ స్కూల్ అధినేత షకీల్ షఫీ తదితరులు మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో నెలకొన్న కరువు, పేదరికం దృష్ట్యా ఇక్కడి ప్రజలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో 1969లో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆర్‌డిటిని ఏర్పాటు చేశారన్నారు.

అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆర్‌డిటి ద్వారా విద్య, వైద్యం, గృహాలు, వ్యవసాయం, సాగునీరు, మౌలిక వసతులు ఇలా అన్ని రకాలుగా ప్రజలకు సేవలు అందుతున్నాయని తెలిపారు. అలాంటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఎ నిధులు రాకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదన్నారు. తక్షణమే నిధులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై స్పందించి ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్‌ఎను పునరుద్ధరించాలని కోరారు. లేనిపక్షంలో రాజకీయ పార్టీలు, కుల, మతాలకు అతీతంగా ఆర్‌డిటి పరిరక్షణకు పోరాటాలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

గిరిజన ప్రత్యేక డిఎస్‌సికి ఆర్డినెన్స్

- జిఓ నెంబరు 3ను పునరుద్ధరించాలి
- వి శ్రీనివాసరావు డిమాండ్
- 2న ఏజెన్సీ బంద్‌కు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గిరిజన ప్రాంత నిరుద్యోగుల కోసం ప్రత్యేక డిఎస్‌సి నిర్వహణకు ఆర్డినెన్స్ తీసుకురావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు, కె సుబ్బరావమ్మతో కలిసి ఆయన మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా జిఓ నెంబరు 3ను పునరుద్ధరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని, దీన్ని నిలబెట్టుకోవాలని కోరారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను నూటికి నూరుశాతం గిరిజనులకే ఇవ్వాలని, కానీ మైదాన ప్రాంతంలో ఉండేవారిని తీసుకెళ్లి షెడ్యూలు 5 ప్రాంతంలో ఉద్యోగాలు ఇస్తోందని తెలిపారు. 1,200 మందిని తొలగించి వారి స్థానంలో గిరిజనేతరులను తీసుకెళ్లి నియమిస్తోందన్నారు. కేటగిరైజేషన్ కోసం డిఎస్‌సి వాయిదా వేశామని చెప్పారని, గిరిజనులను వారి ప్రాంతంలో నియమించేందుకు ఎందుకు కేటగిరి చేయలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో వారంతా గందరగోళం పడుతున్నారని, మే 2న ఏజెన్సీ బంద్‌కు పిలుపు ఇచ్చారని తెలిపారు. వారి బంద్‌కు సిపిఎం మద్దతు ఇస్తుందని వివరించారు. గిరిజన ప్రాంతంలో పదివేల మంది నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకుంటే అందులో 1,600 పోస్టులు అక్కడ ఉన్నాయని తెలిపారు. వాటిని పూర్తిగా గిరిజనులకు ఇవ్వకుండా బయట ప్రాంతాల వారికి ఇవ్వడం షెడ్యూలు 5 ప్రకారం వారికున్న హక్కులను కాలరాయడమేనని అన్నారు. దీన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని పేర్కొన్నారు. జిఓ 3 పునరుద్ధరణ విషయంలో ప్రభుత్వం చెబుతున్న దానికి చేస్తున్న దానికి పొంతన లేదని వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ఎన్నికలైన తరువాత మర్చిపోయారని అన్నారు. వెంటనే జిఓను పునరుద్ధరించడంతోపాటు గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకే ఇవ్వాలని కోరారు.

నెల్లూరులో పూలే బొమ్మ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

పేదల ఇళ్ల కూల్చివేత అన్యాయం

- డిప్యూటీ స్పీకర్ తీరును నిరసిస్తూ ఆందోళనలు

ప్రజాశక్తి- యంత్రాంగం

పేదల ఇళ్లను కూల్చడాన్ని ప్రశ్నించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. రఘురామకృష్ణరాజు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో సోమవారం ఆందోళనలు చేశారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్, సాగర్ హోటల్ వద్ద ఆందోళనలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు మాట్లాడుతూ.. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరులో పేదల ఇళ్లను కూల్చివేసిన ఘటనపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు స్థలాన్ని సందర్శించి, పేదల పక్షాన నిలిచినందుకు రఘురామకృష్ణరాజు తీవ్రమైన పదజాలంతో దూషించారని పేర్కొన్నారు. రఘురామకృష్ణరాజు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, పాలకోడేరులో ఇళ్లు కోల్పోయిన పేదలకు ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం జరిగేంత వరకు సిపిఎం వారికి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ మద్దతు తెలిపి మాట్లాడారు. రఘురామకృష్ణరాజు బాధ్యతారహితంగా వ్యాఖ్యానించటాన్ని ప్రజలు హర్షించరన్నారు. సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో త్యాగం చేస్తున్న జాతీయ నేతల పట్ల అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. నెల్లూరు బాలాజీ నగర్‌లోని సిపిఎం కార్యాలయం నుండి అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ మీదుగా మినీ బైపాస్‌లోని జ్యోతిరావుపూలే విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. శ్రీనివాసరావుపై అగౌరవంగా మాట్లాడిన డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పదవికి అనర్హుడని, ఆయనను రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలని కోరారు. విద్యార్థి దశ నుండి ఉన్నత విలువలు, సైదాంతిక రాజకీయ విలువలు కలిగిన వ్యక్తిగా శ్రీనివాసరావు జీవితాన్ని గడుపుతున్నారన్నారు. స్వార్థాలకు పార్టీలను మారుస్తూ.. నైతిక విలువలు కోల్పోయి జీవితాన్ని గడుపుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికార దర్పంతో దౌర్జన్యంగా పేదల ఇళ్లను కూల్చివేయడం అన్యాయమన్నారు.

అధికారులు అప్రమత్తం

- ఏనుగుల గుంపు దాడిపై పవన్ సమీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపు మూలంగా పంటలు ధ్వంసం, రైతుల దుర్మరణం ఘటనలపై అటవీశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఇటీవల తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లులో కౌలు రైతు ఏనుగుల దాడిలో మృతిచెందడం, తాజాగా పాకాల మండలం, గానుగపెంటలో పంటలు ధ్వంసం చేసిన ఘటనలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఏనుగుల వల్ల ప్రజలకు, ప్రజల వల్ల ఏనుగులకు హాని కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏనుగుల మందలు అటవీ ప్రాంతాల నుంచి సమీప గ్రామాలకు అడవుల్లోకి వచ్చేస్తున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అటవీ ప్రాంతాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలిఫెంట్ కారిడార్‌లో భాగంగా ఏనుగుల మందలు, ఒంటరి ఏనుగులు ఎటు వెళ్తున్నాయో ట్రాక్‌చేయడంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పాటు ఎలిఫెంట్ ట్రాకర్స్ సేవలు స్వీకరించాలని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని పిసిసిఎఫ్‌ను ఆదేశించారు. ఈ మేరకు తిరుపతి డిఎఫ్ఒ పి వివేక్ ఆధ్వర్యాన టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశారు.

స్టీల్‌ప్లాంట్ రక్షణకు చిత్తశుద్ధి ప్రదర్శించాలి

- ఉక్కు ప్రధాన కార్యాలయం వద్ద ధర్నాలో సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాల వల్ల వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రక్షణ ప్రశ్నార్థకంగా మారిందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. కర్మాగార రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. ఉక్కు కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని, సకాలంలో వేతనాలు ఇవ్వాలని, హెచ్‌ఆర్‌ఎను పునరుద్ధరించాలని, ఉక్కు నగరంలో కరెంటు ఛార్జీలు తగ్గించాలని, వంద శాతం వ్యూహాత్మక అమ్మకాన్ని ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్టు కార్మికులను తొలగించరాదని డిమాండ్ చేస్తూ స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంకా కార్యరూపం దాల్చని ప్రయివేటు పరిశ్రమకు అనకాపల్లి జిల్లాలో క్యాప్టివ్ పోర్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం, సొంత ఇనుప గనులు కేటాయించే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయడం, విశాఖ ఉక్కు రక్షణ విషయంలో టిడిపి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనడానికి నిదర్శనమని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి అంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకుంటూ తద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం కాదా ? అని ప్రశ్నించారు. ఉక్కు కార్మికులను ఆర్థికంగా కుంగదీయడంతో గాజువాక నియోజకవర్గ తలసరి ఆదాయం కూడా తగ్గిందని వివరించారు. ఉక్కు ప్రయివేటీకరణ విధానాలను భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ మాట్లాడుతూ కార్మికులకు సరిగా జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. కర్మాగారం భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చడం తగదన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి మాట్లాడుతూ ఉక్కు నగరంలో నివసిస్తున్న కార్మికులకు కరెంటు ఛార్జీలను ఎక్కడా లేని విధంగా పెంచడం దుర్మార్గమన్నారు. ఉత్పత్తి 110 శాతం వస్తున్నప్పటికీ కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకుండా యాజమాన్యం జాప్యం చేయడాన్ని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎన్.రామారావు, ఎం.కృష్ణారావు, పి.శ్రీనివాసరాజు, బి.అప్పారావు, కె,గంగాధర్ పాల్గొన్నారు.

ట్రాక్ అండ్ ట్రేస్ విధానంపై కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం సరఫరాపై పూర్తి స్థాయి పర్యవేక్షణకు ట్రాక్ అండ్ ట్రేస్ విధానాన్ని తీసుకురావాలని భావిస్తున్న ప్రభుత్వం, ఇందుకోసం వివిధ శాఖాధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలో ఎక్సైజ్‌శాఖ నుంచి డైరెక్టర్, ఆర్థికశాఖ నుంచి అదనపు కార్యదర్శి, ఐటిఇ అండ్ సి శాఖ నుంచి డైరెక్టర్ (కమ్యూనికేషన్స్), ఐఅండ్‌సి శాఖ నుంచి అదనపు డైరెక్టర్‌ను కమిటీ సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ విషయ నిపుణులు కావాలని భావిస్తే ఒకరిని నియమించుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీ ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ నుంచి ప్రతిపాదన కోసం అభ్యర్థన (ఆర్‌ఎఫ్‌పి)ను స్వీకరించి, 15 రోజులలోగా తన సిఫార్సులను సమర్పించాలని ఆదేశించారు.

నిబంధనలకు లోబడే ఉర్సాకు భూముల కేటాయింపు

- టాటాకు 99 పైసలకు కేటాయించడంలో తప్పేముంది
- టిడిపి నేత పట్టాభిరామ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నిబంధనలకు లోబడే రాష్ట్ర ప్రభుత్వం ఉర్సా కంపెనీకి భూములు కేటాయించిందని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. ఉర్సాకు 99 పైసలకే ఎకరాను కట్టబెట్టామనడానికి ఉన్న ఆధారాలు ఏమిటని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికి రాకూడదనే కడుపుమంటతో కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. 2019-24 మధ్యలో పైసా పెట్టుబడి రాష్ట్రానికి తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను వెనక్కి తరిమేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉర్సాకు భూమి కేటాయిస్తున్నట్లు ఇంకా జిఓ విడుదల చేయలేదని, భూ కేటాయింపులపై స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులో వచ్చిన ప్రతిపాదనను ఆమోదించామన్నారు. టాటాకు 21.16 ఎకరాలు 99 పైసలకు కేటాయించామని, ఇందులో తప్పేముందని ప్రశ్నించారు. ఈ ధరకు భూములు కేటాయించడం తప్పని మీరు చెప్పగలరా? అని ప్రశ్నించారు.

టిడిపి నాయకులు గాయత్రి సస్పెన్షన్

టిడిపి మహిళా స్టేట్ మీడియా కో-ఆర్డినేటర్ సందిరెడ్డి గాయత్రిని ఆ పార్టీ సస్పెండ్ చేసింది. పార్టీ నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియాలో ఆమెపై వస్తున్న ఆరోపణలు నేపథ్యంలో పార్టీ నుంచి సస్పెండ్ చేసి విచారణకు ఆదేశిస్తున్నామని టిడిపి కార్యాలయ కార్యదర్శి పి అశోక్‌బాబు ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.

4 రోజులపాటు భిన్న వాతావరణ పరిస్థితులు

- కొన్ని జిల్లాల్లో ఎండలు.. మరికొన్ని జిల్లాల్లో వర్షాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా భిన్నమైన వాతావరణ పరిస్థితులు మరో నాలుగు రోజుల పాటు కొనసాగనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్ని చోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల వర్షాలు పడేందుకు అవకాశం ఉందన్నారు. వాతావరణ అనిశ్చితి నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 29న శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు.

ఈ నెల 30న శ్రీకాకుళంలో రెండు, మూడు చోట్ల భారీ వర్షాలు, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, పల్నాడు, శ్రీసత్యసాయి, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. విజయనగరం జిల్లా బాడంగి, బొబ్బిలి, దత్తిరాజేరు, గుర్ల, కొత్తవలస మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లా బలిజపేట, గరుగుబిల్లి, సీతానగరం మండలాల్లో వడగాడ్పుల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీ మధ్య రికార్డు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. సోమవారం నాడు వైఎస్‌ఆర్ జిల్లా సిద్దవటంలో 41.1 డిగ్రీలు, ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం 41.1, నంద్యాల జిల్లా రుద్రవరంలో 40.6, తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో 40.5 , విజయనగరం, కొత్తవలస, పల్నాడు జిల్లా నరసరావుపేటలో 40.3 డిగ్రీలు చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు తెలిపారు.

చెత్త నిర్వహణకు అధిక ప్రాధాన్యత

- 4 థీమ్‌లుగా పరిశుభ్రత కార్యక్రమాలు
- పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చెత్త నిర్వహణకు పంచాయతీలు, పురపాలక సంఘాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యాన కెపాసిటీ బిల్డింగ్, ఆలోచనా మార్పులపై విజయవాడలో సోమవారం ఒకరోజు వర్కుషాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతిరోజూ 6,500 సాలిడ్‌వేస్ట్ వస్తుందని, లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్‌తో కూడుకున్నదని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు చెత్తను తొలగించడానికి తీసుకుంటున్న ఉత్తమ నిర్ణయాలను క్రోడీకరించి రాష్ట్రంలో అమలు చేస్తున్నామని తెలిపారు. ఏరోజుకారోజు చెత్తను తొలగించాలనే దృక్పథంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాలుగు థీమ్‌లుగా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని, వాటిని క్రమబద్ధంగా అమలు చేసి దేశంలోనే మొదటి రాష్ట్రంగా నిలిచేలా కృషి చేస్తామని నారాయణ పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన చర్యలను ఏ మేరకు సమర్థవంతంగా అమలు చేశామన్నది అన్నిటికన్నా ముఖ్యమని వివరించారు. రీసైక్లింగ్‌పై చైతన్యం కలిగించే అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ద్వారానే రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఎపి అగ్రగామిగా ఉంటుందని వివరించారు. అందరి సూచనలు స్వీకరించి స్వచ్ఛత విషయంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. యూరప్‌లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన అమోఘమని తన పర్యటనలో గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ ఉండాలని, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు చేయాల్సిన పనులను ప్రణాళికాబద్ధంగా వివరిస్తే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉందని అన్నారు. పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్‌కుమార్ మాట్లాడుతూ.. విదేశాల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఇక్కడ కూడా అలాంటి పద్ధతులు అలవాటు చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్రం గతేడాది ఆరోస్థానంలో ఉందని, ఈ ఏడాది మెరుగుపరుచుకుంటామని చెప్పారు. ప్లాస్టిక్‌ను డ్రెయిన్లలో వేయకూడదని తెలిపారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణాభివృద్ధిశాఖ డైరెక్టర్ సంపత్‌కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, బాల సంజీవని యాప్‌లో మార్పులు చేయాలని, మినీ వర్కర్లకు మే నెలలో వేసవి సెలవులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి సూర్యకుమారి, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, ఉపాధ్యక్షులు ఎంసిహెచ్ సుప్రజ సోమవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో సుమారు 6,830 సెంటర్లు మినీ అంగన్వాడీ కేంద్రాలుగా నడుస్తున్నాయని, మినీ సెంటర్లలో వర్కర్, హెల్పర్ ఇద్దరి పనులు వర్కర్లే చేయాల్సి రావడంతో పని భారం పెరిగిందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి అసెంబ్లీ సమావేశాల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చామని ప్రకటన చేశారని, ఇప్పటి వరకూ ఉత్తర్వులు జారీ చేయలేదని చెప్పారు. అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చేందుకు వెంటనే ఉత్తర్వులు విడుదల చేయాలన్నారు. బాల సంజీవని యాప్‌లో 7 నెలల నుంచి మూడేళ్లలోపు పిల్లల ఫొటోలు తీయాలని, ప్రీ స్కూల్ పిల్లలకు ఫొటోలు ఆధారంగా రేషన్ ఇవ్వాలని నిబంధనలు తీసుకొచ్చారని తెలిపారు. చాలా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సిగ్నల్స్ లేకపోవడం వల్ల ఫోన్లు పనిచేయడం లేదన్నారు. ప్రీ స్కూల్ పిల్లలు కొంత మంది లేటుగా వస్తున్నందున వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.

వర్కర్స్, హెల్పర్స్, మినీ వర్కర్స్‌లకు ఫేస్ యాప్ ఇన్, ఔట్ లోకేషన్ దీనిలోనూ అనేక సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఫొటోలు, ఇతర పనుల వల్ల ప్రీ స్కూల్ దెబ్బతింటున్నట్లు చెప్పారు. కావున ఈ విధానాలను తొలగించాలని కోరారు. సరుకులన్నీ ఒకేసారి అందడం లేదన్నారు. సెంటర్ల నిర్వహణకు ట్యాబ్‌లు పంపిణీ చేయాలని కోరారు. అదే విధంగా ఖాళీ పోస్టులకు ఉద్యోగోన్నతులు కల్పించడం, మినీలకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వడం, గ్రేడ్-2 సూపర్ వైజర్ పోస్టుల్లో మినీ వర్కర్లకు అవకాశం కల్పించడం, మెనూ ఛార్జీలు పెంచడం, అదనపు హెల్పర్‌లను కేటాయించడం వంటి డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

డిఎస్‌సి అభ్యర్థులకు వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలి

- డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

డిఎస్‌సి అభ్యర్థులకు వయోపరిమితి 47 ఏళ్ల వరకు పెంచాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న డిఎస్‌సి నిరుద్యోగులతో డివైఎఫ్ఐ కార్యాలయం (పూలే అంబేద్కర్ భవన్)లో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఏడేళ్లుగా డిఎస్‌సి నోటిఫికేషన్ లేదని, కావున వయోపరిమితి పెంచాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్, పరీక్ష మధ్య కేవలం 45 రోజులు సమయం ఉండటం వల్ల అభ్యర్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

కనీసం చదువుకోవడానికి 90 రోజుల సమయం ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనివల్ల అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని సూచించారు. నోటిఫికేషన్‌లో ఉన్న లోపాలను సవరించి అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. లేదంటే నిరుద్యోగుల తరపున డివైఎఫ్ఐ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు శివ, కృష్ణ, డిఎస్‌సి అభ్యర్థులు కరుణాకర్, బాబూరావు, వీర్రాజు, ప్రసాద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బోరుగడ్డ అనిల్‌కు రిమాండ్ పొడిగింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి సానుభూతి పరుడు బోరుగడ్డ అనిల్‌కు రిమాండ్ పొడిగిస్తూ పల్నాడు జిల్లా రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం గాయత్రి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్‌లను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినట్లు ఫిరంగిపురం పోలీస్ స్టేషన్లో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో బోరుగడ్డను మార్చి 24న నరసరావుపేట కోర్టులో ప్రవేశపెట్టగా రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లా కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బోరుగడ్డను పోలీసులు పటిష్టమైన బందోబస్తు మధ్య సోమవారం పల్నాడు జిల్లా రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టులో రిమాండ్ పొడిగింపు నిమిత్తం హాజరు పరచగా వచ్చే నెల తొమ్మిది వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

అమరావతి అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

- ఉద్యోగాలిచ్చే స్థాయికి యువత ఎదగాలి
- విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 స్టార్టప్ ఎక్స్‌పో'లో సిఎం చంద్రబాబు నాయుడు
- క్యాంపస్‌లో పలు భవనాల ప్రారంభం

విట్ వర్శిటిలో విద్యార్థులు తయారు చేసిన డ్రోన్లు, సాంకేతిక పరికరాలను పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి-తుళ్లూరు (గుంటూరు జిల్లా)

అమరావతి అభివృద్ధిని ఇక ఎవ్వరూ ఆపలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందని, ప్రభుత్వం కల్పించే అవకాశాలను వారు అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఉద్యోగంతోనే సంతృప్తి చెందకుండా, సంస్థలను స్థాపించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. రాజధాని అమరావతిలోని ఐనవోలు గ్రామంలోని విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'కు చంద్రబాబు హాజరయ్యారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మే 2న ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని పనులను పున:ప్రారంభించబోతున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని, క్వాంటమ్ వ్యాలీకి అమరావతి కేరాఫ్ అడ్రస్ కానుందని వివరించారు. సిలికాన్ వాలీలో కంపెనీల సిఇఒలు అందరూ తెలుగువారు, భారతీయులేనని తెలిపారు.

నాలెడ్జ్ ఎకానమీలో ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ముందుంటే, అందులో తెలుగువారు ట్రెండ్‌సెట్టర్లుగా ఉన్నారన్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి స్పేస్ ఎక్స్ వరకు, గూగుల్ నుంచి మైక్రోసాఫ్ట్ వరకు, నాసా నుంచి వాల్ స్ట్రీట్ వరకు అన్ని చోట్ల మన తెలుగువారే సత్తా చాటుతున్నారని తెలిపారు. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, ఇంద్రానూయీ, అజయ్ బంగా, శాంతను నారాయణ్ వంటి వారు గ్లోబల్ సంస్థలను బలోపేతం చేస్తుండడం మనకు గర్వకారణమని అన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్టణం ఆర్థిక రాజధానిగా, తిరుపతిని ఆధ్యాత్మిక నగరంగా తీర్చిదిద్దుతామని, విశాఖకు త్వరలో మెట్రో రైలు సదుపాయం వస్తుందని తెలిపారు.

విట్ విద్యార్థుల ప్రశ్నలు- సిఎం సమాధానాలు

అమరావతిలో అభివృద్ధి పనులు, రాష్ట్రంలో కొత్త విద్యా సంస్థల ఏర్పాటు, ఐటి, ఎఐ వినియోగంపై విట్ విద్యార్థులు పలు ప్రశ్నలు అడగ్గా ముఖ్యమంత్రి వాటికి సమాధానం చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడంతోపాటు పేదరికం రూపుమాపడం, యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనపై ప్రత్యేక దష్టి పెడుతున్నామని తెలిపారు. ఎన్‌టిఆర్, అంబేద్కర్, కలామ్ వంటి వారంతా సాధారణ స్థాయి నుంచి వచ్చినవారేనని, ఆ మహనీయుల స్ఫూర్తితో యువత తాము ఎంచుకున్న మార్గంలో రాణించాలని దిశానిర్దేశం చేశారు. రాజకీయాలను తాను సేవా మార్గంలోనే చూశానని, రాత్రికి రాత్రే జాక్ పాట్ కొట్టేయాలనుకోవడం అత్యాశే అవుతుందని తెలిపారు. జీవితంలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన వారికి తిరుగుండదని చంద్రబాబు స్పష్టం చేశారు.

ఆకివీడు మండలం అయిభీమవరంలో పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలను పరిశీలిస్తున్న సిపిఎం బైక్ ర్యాలీ బృందం

కూల్చిన చోటనే ఇళ్లు నిర్మించాలి

- రెండో రోజు కొనసాగిన బైక్ యాత్రలో సిపిఎం నేతల డిమాండ్

ప్రజాశక్తి - కాళ్ల (పశ్చిమగోదావరి జిల్లా)

ఉండి నియోజకవర్గంలోని పేదల ఇళ్లను తొలగించడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ యాత్ర సోమవారం రెండో రోజు సాగింది.కాళ్ల మండలంలోని వేంపాడు, బొండాడ, కాళ్ల, జువ్వలపాలెం, ఆకివీడు మండలంలోని అయిభీమవరం, దుంపగడప, ధర్మాపుర అగ్రహారం, సిద్ధాపురం, కాలింగగూడెం, కోళ్లపర్రు, గుమ్ములూరు, తరటావ గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జెఎన్‌వి గోపాలన్ మాట్లాడుతూ అభివృద్ధి అంటే పేదల ఇళ్లు కూల్చడం కాదని, కూల్చేముందు ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉందని తెలిపారు. కాలుష్యానికి కారణం ఏంటి అని తెలుసుకుని, దాని నివారణా చర్యలు చేపట్టకుండా పేదల ఇళ్లు కూల్చడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. బొండాడ గ్రామంలో రోడ్డు పక్కన పేదల ఇళ్లను తొలగించడం చూస్తే పక్షపాత వైఖరి కనబడుతోందన్నారు. రఘురామకృష్ణరాజు అభివృద్ధి పేదలకు నష్టం.. పెద్దలకు లాభం చేకూర్చేలా ఉందని వివరించారు. ఇప్పటికైనా పేదల ఇళ్లకు రక్షణ కల్పించాలని, టిడిపి కూటమి ప్రభుత్వం ఇస్తామన్న మూడు సెంట్ల స్థలాన్ని ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలని, లేకుంటే పేదలకు సిపిఎం అండగా నిలిచి పోరాటాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ యాత్రలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జక్కంశెట్టి సత్యనారాయణ, గొర్ల రామకృష్ణ, దనికొండ శ్రీనివాస్, కె.తవిటినాయుడు, చీర్ల శేషు, బివి.వర్మ, చందక సూరిబాబు, ఎస్‌కె.వలీ, కిషోర్, తిరుమాని శ్రీనివాస్, గండికోట వెంకటేశ్వరరావు, తిరుమాని సుబ్బారావు, కొల్లాటి రాజు, పరిరక్షణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

పలు జిల్లాలకు డిసిసిబి, మార్కెటింగ్ ఛైర్మన్లు నియామకం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పలు జిల్లాలకు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు (డిసిసిబి), జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) ఛైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. ఇందుకు సంబంధించిన జాబితాను టిడిపి సోమవారం విడుదల చేసింది. వీటిల్లో విశాఖపట్నం డిసిసిబి, కృష్ణా డిసిఎంఎస్ ఛైర్మన్లను జనసేనకు కేటాయించగా, మిగిలిన వాటికి టిడిపి నేతలను నియమించింది.

జిల్లా పేరు	డిసిసిబి ఛైర్మన్ పేరు	డిసిఎంఎస్ ఛైర్మన్ పేరు
శ్రీకాకుళం	శివ్వల సూర్యనారాయణ	అవినాష్ చౌదరి
విశాఖపట్నం	కోన తాతారావు	కె బాలాజీ
విజయనగరం	కిమిడి నాగార్జున	గొంప కృష్ణ
గుంటూరు	మాకినేని మల్లికార్జున్‌రావు	వడ్రాణం హరిబాబు
కృష్ణా	నెట్టెం రఘురామ్	బండి రామకృష్ణ
నెల్లూరు	ధనుంజయ రెడ్డి	గొనుగోడు నాగేశ్వర్
చిత్తూరు	అమస రాజశేఖర్ రెడ్డి	సుబ్రహ్మణ్యం నాయుడు
అనంతపురం	కేశవ రెడ్డి	నెట్టెం వెంకటేశ్వర్లు
కర్నూలు	డి విష్ణువర్ధన్ రెడ్డి	జి నాగేశ్వర్ యాదవ్
కడప	బి సూర్యనారాయణ రెడ్డి	యర్రగుండ్ల జయప్రకాష్

మరో ఆరేళ్లలో నేవీకి 26 రాఫెల్ విమానాలు

- రూ.63 వేల కోట్ల ఒప్పందంపై భారత్, ఫ్రాన్స్ సంతకాలు

న్యూఢిల్లీ : భారత నావికాదళం కోసం 26 రాఫెల్-ఎం యుద్ధ విమానాలను అందించేందుకు రూ.63వేల కోట్ల ఒప్పందంపై సోమవారం భారత్ - ఫ్రాన్స్ సంతకాలు చేశాయి. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 21 సింగిల్ సీటర్ జెట్‌లు, రెండు సీట్లతో కూడిన నాలుగు జెట్ ఫైటర్లను 2031 నాటికి అందించే అవకాశం వుందని భావిస్తున్నారు. విమానాల నిర్వహణ, అవసరమైన మౌలిక వసతుల సదుపాయాలు, సిబ్బంది శిక్షణ వంటివి కూడా ఈ ఒప్పందంలో భాగంగా వున్నాయి. నౌసేన్ భవన్‌లో జరిగిన ఈ ఒప్పంద సంతకాల కార్యక్రమంలో రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, నావికా దళ వైస్ చీఫ్ వైస్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, భారత్‌లోని ఫ్రెంచ్ రాయబారి థోరీ మాథౌ హాజరయ్యారు. ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి ఫ్రాన్స్ రక్షణ మంత్రి భారత్‌కు రావాల్సి వుంది. వ్యక్తిగత కారణాల రీత్యా ఆ పర్యటన వాయిదా పడింది. దీంతో ఇరుదేశాల రక్షణమంత్రులు వర్చువల్‌గా సమావేశానికి హాజరైనట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది పూర్తిగా భారత్-ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందమని వివరించాయి. దీంతో పాటు ద్వైపాక్షిక రక్షణ సహకారం బలోపేతమే లక్ష్యంగా ఇరు దేశాల ప్రభుత్వాలు, వాణిజ్య వర్గాల మధ్య అనుబంధ ఒప్పందాలు కూడా జరిగాయి. నావికాళంలోకి వచ్చే ఈ రెండు కొత్త ఆయుధాలు విమాన వాహక నౌకలైన ఐఎన్‌ఎస్ విక్రాంత్, ఐఎన్‌ఎస్ విక్రమాదిత్యల్లో మొహరిస్తారు. దీంతో హిందూ మహా సముద్రంలో భారత నావికాదళం శక్తి సామర్థ్యాలు మరింత బలోపేతమవుతాయి. కాలం చెల్లిన మిగ్-29 దళం స్థానంలో ఇవి చేరతాయి. ప్రస్తుతం భారత నావికాదళంలో మాత్రమే ఈ యుద్ధ విమానం వుంది. ప్రస్తుతం భారత వాయుసేన మొత్తంగా 36 రాఫెల్ యుద్ధ విమానాలను వినియోగిస్తోంది.

బిబిసిపై భారత్ ఆగ్రహం

- పహల్గాం ఉగ్రదాడి కవరేజిపై ఆ సంస్థ ఇండియా హెడ్‌ను మందలిస్తూ కేంద్రం లేఖ

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి ప్రముఖ మీడియా సంస్థ బిబిసి ఇస్తున్న కవరేజీపై భారత ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'కాశ్మీర్‌లో పర్యాటకులపై ఘోరమైన దాడి తర్వాత పాకిస్తాన్ భారతీయులకు వీసాలను నిలిపివేసింది' అనే శీర్షికతో సదరు మీడియా సంస్థ ప్రచురించిన కథనంపై కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ శీర్షిక తప్పుదారి పట్టించేదిగా ఉన్నదనీ, భారత్‌ను హంతకుడిగా తప్పుగా చిత్రీకరిస్తుందని వివరించింది. భారత్‌లోని బిబిసి కార్యకలాపాలకు నాయకత్వం వహిస్తున్న జాకీ మార్టిన్‌కు అధికారిక లేఖను రాసింది. సదరు కథనంలో 'ఉగ్రదాడి'కి బదులు.. 'మిలిటెంట్ అటాక్'గా అభివర్ణించటం పైనా భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు బిబిసి ఇండియా హెడ్ జాకీ మార్టిన్‌ను మందలించింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇకపై బిబిసి కవరేజీని పరిశీలిస్తుందని పేర్కొన్నది.

మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వైసిపి ఎంపి పివి మిథున్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఇప్పటికే ఈ పిటిషన్‌పై రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. ఈ నేపథ్యంలో సమాధానాన్ని దాఖలు చేసేందుకు రెండు వారాలు గడువు ఇవ్వాలని మిథున్ రెడ్డి తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ సింఘ్వి మను, నిరంజన్ రెడ్డి కోరారు. దీనికి అనుమతినిస్తూ ధర్మాసనం తదుపరి విచారణను మే 13కు వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, సిద్ధార్థ లూథ్రా హాజరయ్యారు.

కోకో గింజలకు అంతర్జాతీయ ధర చెల్లించాలి

- ఉద్యాన శాఖ కమిషనరేట్ వద్ద రైతులు భారీ ధర్నా

ధర్నా చేస్తున్న రైతులు

ప్రజాశక్తి-గుంటూరు

కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర కల్పించాలని కోరుతూ కోకో రైతులు గుంటూరు చుట్టుగుంటలోని ఉద్యాన శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కోనసీమ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై కేశవరావు మాట్లాడుతూ అధికారుల మెతక వైఖరి వల్లే కంపెనీలు ధర తగ్గిస్తున్నాయన్నారు. రైతుల పక్షాన ఉండాల్సిన అధికారులు కోకో పంటకు ధరల నిర్ణయంపై నాన్చివేత ధోరణి తగదని తెలిపారు. పంటలకు ప్రభుత్వాలు తగిన ధరలు నిర్ణయించకుండా రైతుల్ని వేధిస్తున్నాయని అన్నారు. మంచి ధర సాధించుకునే వరకూ రైతులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాస్ మాట్లాడుతూ కోకో గింజల కొనుగోలు కంపెనీలు రోజురోజుకీ ధర తగ్గించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో కిలోకు రూ.750లు ధర ఉండగా రాష్ట్రంలో 550 నుంచి 450 వరకు కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయని తెలిపారు. పంటను విక్రయించుకోవటానికి కంపెనీలను బతిమాలుకోవాల్సి వస్తోందని, కౌలురైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, పెట్టుబడి ఖర్చులతోపాటు, కౌలు చెల్లిస్తూ, సరైన ధర రాక ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని కోకో రైతుల్ని ఆదుకోవాలని, అంతర్జాతీయ ధర ప్రకారం కొనుగోలు చేయించాలని, సీజన్, అన్‌సీజన్ పంట మొత్తాన్ని కొనుగోలు చేయాలని కోరారు. ధర్నా అనంతరం ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హరనాథరెడ్డికి వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లోగా కంపెనీలతో సమావేశం నిర్వహించి ధర తగ్గించకుండా చర్యలు తీసుకుంటామని, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ధర్నాలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు పానుగంటి అచ్యుతరామయ్య, ఉప్పుగంటి భాస్కరరావు, ఉప్పర కాశీ, సంఘం సహాయ కార్యదర్శులు జి.వీరారెడ్డి, బి.వెంకట సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంచుమాటి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

సిఐడిలో హోంగార్డుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- మే 1 నుంచి 15 వరకు దరకాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపి క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ (సిఐడి) విభాగంలో 28 హోంగార్డుల పోస్టుల భర్తీకి సోమవారం సిఐడి నోటిఫికేషన్ విడుదల చేసింది. అర్హులైన మహిళా, పురుష అభ్యర్థుల నుంచి దరకాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 50 ఏళ్లు, విద్యార్హత ఇంటర్‌మీడియట్‌గా పేర్కొన్నారు. అభ్యర్థులు కచ్చితంగా కంప్యూటర్ పరిజ్ఞానం, డ్రైవింగ్ లైసెన్స్ (ఎల్‌ఎంవి/హెచ్‌ఎంవి కలిగి ఉండాలి. దరకాస్తులను మే ఒకటి నుంచి 15వ తేదీ వరకు స్వీకరిస్తారు. దరకాస్తులు https//apcid.gov.in అందుబాటులో ఉంటాయని ఎపి సిఐడి విభాగం పేర్కొంది. మరింత సమాచారం తెలుసుకోవాల్సిన వారు 9440700860 నెంబరుకు ఆఫీస్ పని వేళల్లో సంప్రదించాలని పేర్కొంది.

మాట్లాడుతున్న తెలకపల్లి రవి, చిత్రంలో ఎంవిఎస్.శర్మ తదితరులు

ప్రభుత్వ జాబితాలో ప్రజాకవులకు స్థానం లేదా ?

- తెలుగు జాతి వికాసానికి పునాదులేసిన కవులను మరచిపోవడం తగదు : తెలకపల్లి రవి

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ప్రభుత్వ జాబితాలో ప్రజాకవులకు స్థానం లేదా? అని ప్రముఖ రచయిత, రాజకీయ విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టు తెలకపల్లి రవి ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర రాజకీయ, సాంస్కృతిక ఒత్తిడిలో ఉన్నట్టు అనిపిస్తోందన్నారు. విశాఖలో ఎవరికి ఎక్కడ భూములివ్వాలి, విశాఖ ఉక్కును ఎలా ప్రయివేట్ వాళ్లకివ్వాలి వంటి విషయాలే తప్ప తెలుగు జాతి వికాసానికి పునాదులు వేసిన గురజాడ, కందుకూరి, జాషువాలను రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన తెలుగు కవుల జాబితాలో విస్మరించడం అభ్యంతరకరమని, అచారిత్రకమని అన్నారు. తెలుగు భాషా వైతాళికులుగా జాతిని తమ కవిత్వం ద్వారా ఉత్తేజపరిచి మేల్కొలిపిన వీరిని మరచిపోతే తెలుగు ప్రజలు సహించబోరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విశాఖలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, సాహితీ స్రవంతి ప్రతినిధులు చలపతి, రామారావులతో కలిసి ఆయన సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పొడవునా తలచుకోవాల్సిన ప్రముఖుల జయంతులు, వర్ధంతుల జాబితాను ప్రభుత్వం ఇటీవల విడుదల చేయగా ఒక్క కవయిత్రి మొల్ల పేరు మాత్రమే అందులో ఉందని, గురజాడ, కందుకూరి, జాషువా వంటి వారి పేర్లు కనబడకుండా పోయాయని తెలిపారు. రాష్ట్ర విభజన జరిగాక సాంస్కృతిక పునరుజ్జీవనం కోసం పనిచేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. జాబితాను సవరించి కందుకూరి, జాషువా, గురజాడ, చాసో, రావిశాస్త్రి, ఆదిభట్ల నారాయణదాసుల పేర్లను చేర్చాలని డిమాండ్ చేశారు. విద్య, వైజ్ఞానిక రంగాలకు ఊపిరిలూదిన ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆ వర్సిటీ తొలి విసి కట్టమంచి రామలింగారెడ్డి నుంచి ఇప్పటి వరకూ ఉన్న విద్యావేత్తలు, సాంస్కృతికవేత్తలకు గుర్తింపు కలిగిన ఈ ప్రాంగణాన్ని చంద్రబాబు విస్మరించడం బాధాకరమన్నారు. విశ్వనాథ సత్యనారాయణకు వేయి పడగలపై గుర్తింపు లభించింది ఎయులోనేనని, సర్వేపల్లి రాధాకృష్ణ ఇక్కడి వారేనని గుర్తు చేశారు. గ్రంథాలయాల పునర్వికాస ఉద్యమం విజయవాడలో మొదలైందని, సాహితీ స్రవంతి దీనికి మద్దతు ఇస్తోందని తెలిపారు. కవుల పుస్తకాలకు ప్రభుత్వం ప్రాచుర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేడు మీడియా విశ్వసనీయత విలేకర్లపై ఆధారపడి కాకుండా మీడియా సంస్థలపై ఆధారపడి ఉందన్నారు. ఈ నేపథ్యంలో రచయితల భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగించకూడదని వెల్లడించారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడిని అవకాశంగా తీసుకుని మతానికి అన్వయించకూడదని తెలిపారు.

పొగాకు రైతు సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు వి కృష్ణయ్య

బర్లీ పొగాకును వెంటనే కొనాల్సిందే

- లేకుంటే 5న సిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తాం : కృష్ణయ్య

ప్రజాశక్తి-పర్చూరు (బాపట్ల జిల్లా)

నల్లబర్లీ పొగాకుని తక్షణమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య డిమాండ్ చేశారు. పర్చూరులోని అద్దంకి నాంచారమ్మ కల్యాణ మండపంలో, ఇంకొల్లులో గర్ల్స్ హైస్కూల్లో సోమవారం పొగాకు రైతులతో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వి కృష్ణయ్య మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక పొగాకు రైతులు అల్లాడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. నల్లబర్లీ పొగాకుని టుబాకో బోర్డు పరిధిలోకి తీసుకురావాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పొగాకుని కొనుగోలు చేయకపోతే మే 5న సిఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. విదేశాల్లో నల్లబర్లీ పొగాకుకి మంచి గిరాకీ ఉందన్నారు. ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల్లో అధిక ఆదాయాలు పొందుతున్న ఐటిసి, దక్కన్, జిపిఎ, రిలయన్స్, మహాలక్ష్మి, బొమ్మిడాల తదితర కంపెనీలు పొగాకుని కొనుగోలు చేసేలా వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సదస్సుల్లో నల్లమడ రైతుసంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, ఉపాధ్యక్షులు వి హనుమారెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రైతుసంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, పర్చూరు ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యర్థులకు దీటుగా ప్రజల్లోకి

- వైసిపి నాయకత్వానికి సజ్జల సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పార్టీ ఆలోచనలు, విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రత్యర్థులకు దీటుగా ఎలా తీసుకెళ్లాలనే అంశాలను అర్థం చేసుకుని ముందుకెళ్లాలని వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధికార ప్రతినిధులతో సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రధాన కార్యదర్శులు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, పూడి శ్రీహరి పాల్గొన్నారు. మీడియా ద్వారా ప్రజలను భ్రమల్లో పెట్టి బలమైన అత్యంత శక్తిమంతమైన దురాలోచన చేయగలిగే ప్రత్యర్థిని ఎదుర్కొంటున్నామని సజ్జల తెలిపారు. ప్రతి అంశంపై అవగాహన పెంచుకుంటే స్మార్ట్‌ఫోన్ సాయంతో విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లొచ్చని తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధులుగా అవగాహన అవసరమని, చంద్రబాబు ఏమి చేసినా చారిత్రక అవసరం అన్నట్లు మీడియాతో ప్రచారం చేస్తున్నారని, ఎక్కువగా ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు పెట్టుకుని ఫేక్ ప్రచారానికి దిగుతున్నారని విమర్శించారు. వక్ఫ్ బిల్లును వైసిపి వ్యతిరేకించిందని, దాన్ని కూడా తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. అనేక స్కాములు చేస్తూ ఆధారాలు ఉన్నా వాటిని బయటకు రానీయకుండా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టులు వచ్చినా రాకపోయినా అడ్వాన్సులు పేరిట దోచుకుంటున్నారని ఆరోపించారు. అపోహలు, అనుమానాలతో వైసిపికి దూరమైన వారిని దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పేరుతో చంద్రబాబు ఆడుతున్న వికృత క్రీడను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ : అప్పిరెడ్డి

కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని వైసిపి ఎమ్మెల్సీ అప్పిరెడ్డి అన్నారు. ప్రజా తీర్పుతో గెలిచిన వారిని పార్టీ ఫిరాయించేలా చేసి పదవులు దక్కించుకుంటే వాటికి విలువ ఉంటుందా? అని ప్రశ్నించారు. కుప్పంలో బలం లేకపోయినా టిడిపి గెలిచిందంటే అంతకంటే అన్యాయం మరొకటి లేదని అన్నారు. దౌర్జన్యాలు, దాడులతో వైసిపి నాయకులను బెదిరిస్తున్నారన్నారు.

జెఎన్‌యుఎస్‌యు ఎన్నికల్లో ఎఐఎస్‌ఎ, డిఎస్‌ఎఫ్ కూటమి గెలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ (జెఎన్‌యుఎస్‌యు) ఎన్నికల్లో ఎఐఎస్‌ఎ, డిఎస్‌ఎఫ్ కూటమి గెలుపొందింది. సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో సెంట్రల్ ప్యానెల్‌లో మూడింటిని ఎఐఎస్‌ఎ, డిఎస్‌ఎఫ్ కూటమి సొంతం చేసుకుంది. ఎబివిపి ఒక స్థానాన్ని గెలుచుకుంది. ఎఐఎస్‌ఎ నుండి నితీష్ కుమార్ అధ్యక్షులుగా, డిఎస్‌ఎఫ్ నుండి మనీషా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు డిఎస్‌ఎఫ్ నుండి ముంటేహా ప్రధాన కార్యదర్శిగా గెలిచారు. ఎబివిపి నుండి వైభవ్ మీనా జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.

యెమెన్‌పై అమెరికా దాడుల్లో 68 మంది మృతి

సనా : యెమెన్‌పై అమెరికా దళాలు బాంబు దాడులకు పాల్పడ్డాయి. తాజాగా యెమెన్‌లోని ఉత్తర సనాలో ఆఫ్రికన్ వలసదారులను వుంచిన నిర్బంధ కేంద్రంపై అమెరికా దళాలు బాంబు దాడులకు దిగాయి. ఈ దాడుల్లో 68మందికి పైగా మృతి చెందారని, 47 మందికిపైగా గాయపడ్డారని సోమవారం హౌతీ మీడియా వర్గాలు వెల్లడించాయి.

వెలువడినది

24వ మహాసభ రాజకీయ తీర్మానం
2025 ఏప్రిల్ 2-6 తేదీలలో మదురై, తమిళనాడు లో జరిగిన అఖిల భారత మహాసభ ఆమోదించినది
రూ. 20/-

ప్రతులకు
ప్రజాశక్తి బుక్‌హౌస్
డోరు నెం.27-1-54, కారల్‌మార్క్సురోడ్, విజయవాడ - 2
ఫోన్ : 9490099061, 9490099057

బ్రాంచీలు
విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ టర్బో మెషినరీ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీ తోట చంద్రకాంత్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ వారు కోడ్ యొక్క సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే IBC, 2016 యొక్క సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన CP (IB) No. 285/95/HDB/2021 లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న **శ్రీ తోట చంద్రకాంత్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **24.04.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ తోట చంద్రకాంత్ యొక్క రుణదాతలను **05.05.2025 న** లేదా ఆలోగా తగిన రుజువుతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్- 500033, తెలంగాణ వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేది: 05.05.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలా తీసిన శ్రీ తోట చంద్రకాంత్ యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	శ్రీ తోట చంద్రకాంత్
2.	దివాలాదారు చిరునామా	తండ్రి టి. సుబ్బరాయుడు, నివాసం: ప్లాట్ నెం. 296, రోడ్ నెం. 25, సిసికె ఛాంబర్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 ఇంకొక చిరునామా ఇం.నెం. 22, లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ-500032.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	24.04.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	05.05.2025 (పబ్లిక్ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	పేరు: కాశి శ్రీనివాస్ రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019-2020/12840
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4బి, ఫ్లాట్ నెం. 4బి, జైన్స్ భవాని రెసిడెన్సీ, స్ట్రీట్ నెం. 3, కాకతీయ నగర్, హబ్సిగూడ, హైదరాబాద్-50007. ఇ-మెయిల్: Srinivaskashyap111080@gmai.com
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. ఇ-మెయిల్: pg.turbomachinery@gmail.com

గమనిక: రుజువుతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కాశి శ్రీనివాస్
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 29.04.2025 IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019-2020/12840
ప్రదేశం: హైదరాబాద్ AFA 31.12.2025 వరకు చెల్లుతుంది

సంపాదకీయం

లోపాలు సరిదిద్దాలి

ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డిఎస్‌సి-2025 నోటిఫికేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టిన రోజు ఏప్రిల్ 20న వెలువడింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న డిఎస్‌సి నోటిఫికేషన్ రాకతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. మొత్తం 16,347 పోస్టులను ప్రభుత్వం భర్తీకి ఉపక్రమించడం స్వాగతించదగినది. కాగా నోటిఫికేషన్‌లో లోపాలు ఉద్యోగార్థులను కలవరపెడుతున్నాయి. పలు సందిగ్ధాలకు, గందరగోళానికి గురి చేస్తున్నాయి. మెగా డిఎస్‌సి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన నాటి నుంచి గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి డిమాండ్ ముందుకొచ్చింది. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను నూటికి నూరు శాతం గిరిజనులకే ఇచ్చేందుకు ఉద్దేశించిన జిఒ నెం.3 ని తాము అధికారంలోకొస్తే పునరుద్ధరిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడేమో ఆ ప్రస్తావన లేకుండా డిఎస్‌సి నోటిఫికేషన్ జారీ చేసి టీచర్ పోస్టులు భర్తీ చేయ నిశ్చయించడం చూస్తుంటే ఎన్నికల్లో గిరిజన నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని మర్చిపోయినట్లే కనిపిస్తోంది. డిఎస్‌సిలో 1,600 పోస్టుల వరకు ఏజెన్సీలో వస్తాయి. వాటిని ఇతర ప్రాంతాల వారితో నింపితే స్థానిక గిరిజన యువతకు తీరని అన్యాయం వాటిల్లుతుంది. ఇది రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాంత గిరిజనుల హక్కులను కాలరాయడమే. యువత ఆందోళన బాట పట్టారు. మే 2న ఏజెన్సీ బంద్‌కు పిలుపునిచ్చారు. వారి ఆందోళనలతోనైనా జిఒనెం.3ని పునరుద్ధరించి ఎన్నికల హామీని టిడిపి కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. గిరిజనులకు ప్రత్యేక డిఎస్‌సి కోసం ఆర్డినెన్స్ తేవాలి.

డిఎస్‌సి అభ్యర్థులను ఆందోళనకు గురి చేస్తున్న మరో అంశం మార్కుల అర్హత. ఎస్‌టి, ఎస్‌సి, బిసి, వికలాంగులకు తప్పనిసరిగా 45 శాతం మార్కులుండాలన్న నిబంధన ఆయా తరగతుల అభ్యర్థులకు నష్టం కలిగిస్తుంది. ఇంటర్‌లో, డిగ్రీలో, పి.జి.లో 40 శాతం మార్కులొచ్చిన వారు డైట్, బిఇడి చేశారు. టెట్‌లో ఉత్తీర్ణత పొంది ఉపాధ్యాయ పోస్టులకు అర్హత సాధించారు. కాగా ఇప్పుడు 45 శాతం మార్కులను అర్హతగా పేర్కొనడం వలన వీరందరూ అన్యాయానికి గురవుతారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, వికలాంగులను ఉద్యోగానికి దూరం చేసే, సామాజిక న్యాయానికి తూట్లు పొడిచే 'మార్కుల' నిబంధనను సడలించాలని ఉద్యోగార్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అభ్యర్థులను బాధిస్తున్న మరో ముఖ్యాంశం వయో పరిమితి. ఏడేళ్లుగా డిఎస్‌సి లేదు. ఉద్యోగం కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్న వారి వయసు మీరిపోయింది. ఈ తరుణంలో వయో పరిమితి 47 ఏళ్లు చేయాలన్న డిమాండ్ సహేతుకమైనది. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించాలి. అభ్యర్థులు పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కనీసం 90 రోజుల సమయం ఇవ్వాలని, ఒక జిల్లాకు ఒకే పేపర్ ఉండాలన్న కోర్కెలూ వ్యక్తమవుతున్నాయి.

మెగా డిఎస్‌సి కోసం కూటమి ప్రభుత్వం తొలి సంతకం చేసి దాదాపు పది నెలలైంది. నిరుద్యోగుల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా నోటిఫికేషన్ వచ్చింది. కసరత్తుకు బోల్డంత సమయం తీసుకుంది. విద్యాహక్కు చట్టం, హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల పోస్టులు భర్తీ కావాలని ఉపాధ్యాయ సంఘాలు తెలుపుతున్నాయి. పాఠశాలల విలీనం, జాతీయ విద్యా విధానం అమలు వలన టీచర్ పోస్టులు తగ్గుతున్నాయన్న ఆవేదన నెలకొంది. కూటమి ప్రభుత్వం మాత్రం 16 వేల చిల్లర పోస్టులనే భర్తీ చేస్తోంది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణతో లింకు పెట్టి కొన్ని నెలలపాటు నోటిఫికేషన్‌ను వాయిదా వేసింది. ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణపై పాక్షికంగానే నిర్ధారణ చేశారు. ప్రస్తుతానికి రాష్ట్రం యూనిట్‌గా అమలు చేస్తున్నారు. జనగణన పూర్తయ్యాక జిల్లా యూనిట్ అని చెబుతున్నారు. ఎస్‌సి వర్గీకరణ పద్ధతి ప్రకారం జరగలేదంటూ న్యాయస్థానాల్లో వ్యాజ్యాలు పడ్డాయి. వాటిపై కోర్టులు ఏం నిర్ణయాలు తీసుకుంటాయో వేచి చూడాలి. అన్నీ అనుకున్నట్లు జరిగితే జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఆగస్టు 1న అపాయింట్‌మెంట్ ఆర్డర్లు ఇస్తారు. ఇంతా చేసినా విద్యా సంవత్సరంలో రెండు నెలలు గడిచిపోతాయి. ఏమైనా అవాంతరాలొస్తే ఇంకెంత ఆలస్యమవుతుందో! నోటిఫికేషన్‌లో లోపాలను సరిదిద్ది రీనోటిఫికేషన్ ఇచ్చి తమకు న్యాయం చేయాలన్న అభ్యర్థుల డిమాండ్‌ను అంగీకరించడం ప్రభుత్వ ధర్మం!

మంచి మాట

కార్మికవర్గ పిల్లలకు కూడా అన్ని రకాల అవకాశాలూ అందుబాటులో వుండాలి. వారు తమ వ్యక్తిత్వాన్ని సాధ్యమైనంత ఎక్కువగా పెంచుకోవడానికి వీలుగా వుండాలి. ఆ విధంగా పిల్లలకూ, సమాజానికి కూడా అత్యంత ఎక్కువ ఉత్పాదకత చేకూర్చే విధంగా విద్యా విధానం వుండాలి.

- ఆంటోనియో గ్రాంసీ,
ఇటాలియన్ కమ్యూనిస్టు పార్టీ నేత, మార్క్సిస్టు మేధావి.

Antonio Gramsci

అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం

ప్రజా ప్రభాతం

ప్రభాత్ పట్నాయక్

అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళ్ళుంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు.

అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది "యూదు వ్యతిరేకత"ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు. అయితే ఈ "యూదు వ్యతిరేకత" అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు "యూదు వ్యతిరేకత"గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు.

టఫ్ట్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించవచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు.

ఇంతకూ "యూదు వ్యతిరేకత"ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది.

కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన "ఆక్రమణ వలసవాదాన్ని" గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్‌లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. "యూదు వ్యతిరేకత" వేరు. "యూదు జాత్యహంకార విస్తరణవాదం" వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్ళు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు.

ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద–వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ– దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా?

1960–70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తుండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు?

సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా సామ్రాజ్యవాదం ఉండేదో, ఇప్పుడూ అంతే నిర్దాక్షిణ్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బలహీన పడిన సామ్రాజ్యవాదం ఆ తర్వాత కాలంలో కోలుకుని మళ్ళీ పుంజుకుంది. వియత్నాం యుద్ధంలో అమెరికా ఓడిపోయినా, సామ్రాజ్యవాదం మొత్తంగా చూసినప్పుడు తన బలాన్ని కూడగట్టుకోగలిగింది. ఒక పక్క సోవియట్ యూనియన్ నుండి సామ్రాజ్యవాదానికి తీవ్రమైన సవాలు ఎదురౌతూనే వుండేది. అయినా, ఆ సవాలును తాను తట్టుకోగలను అన్న ధీమా సంపాదించుకుంది సామ్రాజ్యవాదం. అప్పటి వైరుధ్యాలను తాను ఎదుర్కొని తనకు అనుగుణంగా మలుచుకోగలదన్న ధీమా అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఉండేదని పాల్ బేరన్, పాల్ ఎం స్వీజీ, హెర్బర్ట్ మార్కస్ వంటి మార్క్సిస్టు మేధావులు భావించారు.

> **ఇప్పుడు జరుగుతున్నదానికి కారణం ట్రంప్ అనే వ్యక్తికి ఫాసిస్టు మైండ్‌సెట్ ఉండడమే అని వారు అంటారు. అటువంటి మైండ్‌సెట్ ఉన్న వ్యక్తి అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నిక కావడమే ఇప్పుడు నెలకొన్న సంక్షోభాన్ని వెల్లడి చేస్తోందని వారు గ్రహించాలి. సంక్షోభ సమయంలో తమ ఆధిపత్యం చేజారిపోకుండా కాపాడుకోడానికి పాలకవర్గాలు అప్పట్లో ఫాసిస్టులతో చేతులు కలిపినట్టే ఇప్పుడు నయా ఫాసిస్టులతో చేతులు కలుపుతున్నారు. ఇప్పుడు నెలకొన్న పరిస్థితికి ట్రంప్ గాని ఇక్కడ నరేంద్ర మోడీ కాని కారణం కాదు. వారిని అధికార పీఠం మీద పాలక వర్గాలు కూర్చోబెట్టడానికి కారణభూతమైనది ప్రస్తుతం నెలకొన్న సార్వత్రిక ఆర్థిక సంక్షోభమే.**

అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం, దానితోబాటు మొత్తం సామ్రాజ్యవాద శిబిరం ఒక సంక్షోభంలో పూర్తిగా దిగబడిపోయివుంది. ఈ పరిస్థితుల్లో తనకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా, వారందరినీ ఎలాగైనా వదిలించుకోవాలనే యావ ఈ సంక్షోభ కారణంగానే సామ్రాజ్యవాదానికి పట్టుకుంది. ఆ వ్యతిరేకత యూనివర్సిటీ క్యాంపస్‌లలో ఉండే మేధావుల నుంచే భావాల రూపంలో వచ్చినా, దానిని సైతం సహించే పరిస్థితి సామ్రాజ్యవాదానికి లేదు. అమెరికన్ విద్యా సంస్థల క్యాంపస్‌లన్నీ ఉదారవాదులతో, వామపక్ష మూకలతో నిండిపోయి వున్నాయని, వారందరినీ వదిలించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది. దానికి అనుగుణంగానే అధికారులు ఎక్కడికక్కడ క్యాంపస్ నిరసనకారుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు.

ఈ నిర్ధారణను చాలా మంది వ్యతిరేకించవచ్చు. ఇప్పుడు జరుగుతున్నదానికి కారణం ట్రంప్ అనే వ్యక్తికి ఫాసిస్టు మైండ్‌సెట్ ఉండడమే అని వారు అంటారు. అటువంటి మైండ్‌సెట్ ఉన్న వ్యక్తి అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నిక కావడమే ఇప్పుడు నెలకొన్న సంక్షోభాన్ని వెల్లడి చేస్తోందని వారు గ్రహించాలి. సంక్షోభ సమయంలో తమ ఆధిపత్యం చేజారిపోకుండా కాపాడుకోడానికి పాలకవర్గాలు అప్పట్లో ఫాసిస్టులతో చేతులు కలిపినట్టే ఇప్పుడు నయా ఫాసిస్టులతో చేతులు కలుపుతున్నారు. ఇప్పుడు నెలకొన్న పరిస్థితికి ట్రంప్ గాని ఇక్కడ నరేంద్ర మోడీ కాని కారణం కాదు. వారిని అధికార పీఠం మీద పాలక వర్గాలు కూర్చోబెట్టడానికి కారణభూతమైనది ప్రస్తుతం నెలకొన్న సార్వత్రిక ఆర్థిక సంక్షోభమే.

ఈ సంక్షోభం తాలూకు ప్రత్యేక లక్షణం ఏమంటే, ఇందులోంచి బైట పడడానికి ప్రయత్నం చేసిన ప్రతీసారీ ముందున్నదాని కన్నా లోతైన సంక్షోభంలోకి కూరుకుపోవడం. అధిక సుంకాల యుద్ధం తదితర చర్యలతో ట్రంప్ ఇప్పుడు ఆ సంక్షోభం నుంచి బైటకు అమెరికాను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని ఆ ప్రయత్నాలు సంక్షోభాన్ని మరింత జటిలం చేసేస్తున్నాయి. ఇది ఆ సంక్షోభ లక్షణం. కాని కొందరు ఈ పరిస్థితికి ట్రంప్ చేసే పిచ్చి పనులే కారణం అని వాదిస్తున్నారు. ఆ పిచ్చి పనుల వెనుక ఉన్న అసలు కారణం అయిన సంక్షోభాన్ని గుర్తించడానికి నిరాకరిస్తున్నారు. వస్తూత్పత్తి రంగ పరిశ్రమల్ని తిరిగి అమెరికాకు రప్పించడానికి ట్రంప్ విధిస్తున్న అధిక సుంకాలు సర్వత్రా తీవ్ర అనిశ్చిత పరిస్థితి ఏర్పడడానికి దారి తీశాయి. పైగా అమెరికాలో వాటి వలన ఆర్థిక మందగమనం మరింత పెరిగింది. దాంతో అమెరికా ఆ సుంకాల యుద్ధాన్ని తాత్కాలికంగానైనా ఆపవలసి వచ్చింది. అలాగే అమెరికన్ డాలర్ విలువను ఎలాగైనా పెంచాలని ట్రంప్ చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టి అనేక దేశాలు డాలర్–రహిత వ్యాపారం వైపు మొగ్గు చూపడానికి, తద్వారా డాలర్‌కు ఉన్న బలాన్ని సైతం దెబ్బ కొట్టడానికి దారి తీశాయి.

ఇప్పుడ విదేశీ విద్యార్థులను వెనక్కి పంపేయాలని ట్రంప్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం కూడా అలాగే బెడిసికొట్టక మానదు. క్లాసుల్లో చెప్పినది వినడం తప్ప తమ తమ స్వంత అభిప్రాయాలను వ్యక్తం చేయకూడదని, మానవాళిని ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ళ గురించి ఎక్కడా నోరిప్పకూడదని ట్రంప్ ప్రభుత్వం ఆదేశిస్తున్నది. దాని వలన అమెరికన్ విద్యా వ్యవస్థే ఎక్కువగా దెబ్బ తినిపోతుంది. ఇప్పుడు అమెరికాలో చదువుకుంటున్న విదేశీ విద్యార్థులు 11 లక్షల మంది వరకూ ఉన్నారు. వారిలో అత్యధికులు ఫీజులు చెల్లించి చదువుకుంటున్నవారే. ఆ ఫీజులతోనే అమెరికన్ విద్యావ్యవస్థ నడవగలుగుతోంది. హార్వర్డ్, కొలంబియా వంటి యూనివర్సిటీలకు సైతం అమెరికన్ ఫెడరల్ ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపివేస్తోంది. "యూదు వ్యతిరేకుల" కేంద్రాలుగా అవి తయారౌతున్నాయన్నది ప్రభుత్వ ఆరోపణ. ఇప్పుడు ప్రభుత్వ నిధులూ నిలిచిపోయి, విదేశీ విద్యార్థులూ రావడం మానుకుంటే అమెరికన్ విద్యావ్యవస్థ గతి ఏమిటి? భిన్నమైన భావాల నడుమ నడిచే సంఘర్షణ లోంచే కొత్త కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, సమాజ సమస్యలకు పరిష్కారాలు లభిస్తాయి. అటువంటి భావ సంఘర్షణను అణచివేయడం వలన అమెరికాకు కలిగే నష్టం అపారం. దాన్ని పక్కన పెట్టినా, ఆర్థికంగా కూడా ఆ యూనివర్సిటీలు నడవలేని పరిస్థితి ఎదురౌతుంది.

మూడవ ప్రపంచ దేశాలకు ఈ పరిస్థితి ఒక కొత్త అవకాశాన్ని కల్పిస్తోంది. ఇంతకాలమూ తెలివైన మేధావులంతా అమెరికాకు వెళ్ళిపోతున్నారని, మేధో వలసలు జరిగిపోతున్నాయని బాధపడుతున్నాం. అత్యుత్తమమైన నిపుణుల్ని మన వద్ద నిలబెట్టుకోలేకపోతున్నాం అని వాపోతున్నాం. ఇప్పుడు అమెరికా వారిపట్ల వ్యవహరిస్తున్న తీరు మన వంటి దేశాలకు కొత్త అవకాశాలను ఇస్తున్నట్టే కదా? మోడీ ప్రభుత్వం ఈ పరిస్థితిని ఉపయోగించుకుని ఇక్కడి యూనివర్సిటీలను ప్రజాతంత్ర యుతంగా నడపడానికి పూనుకుంటుందని మనం ఆశించలేం. కాని మోడీకి ప్రత్యామ్నాయంగా రూపొందే శక్తులు ఈ పరిస్థితిని ఒక అవకాశంగా ఉపయోగించడానికి ప్రయత్నించాలి. జర్మనీలో హిట్లర్ యూదు మేధావులను వేధింపులకు గురి చేస్తున్నప్పుడు వారిలో అత్యధికులు జర్మనీని వదిలిపెట్టి ఇతర దేశాలకు వెళ్ళిపోయారు. అప్పుడే విశ్వభారతి యూనివర్సిటీని స్థాపించిన రవీంద్రనాథ్ టాగూర్ ఆ మేధావులలో కొందరిని తమ యూనివర్సిటీకి తీసుకురావడానికి ప్రయత్నించాడు. ఇప్పుడు కూడా దేశంలో ప్రజాతంత్ర శక్తులు ఎక్కడెక్కడ బలంగా ఉన్నాయో అక్కడల్లా అటువంటి ప్రయత్నాలే చేయాలి. **(స్వేచ్ఛానుసరణ)**

వారానికి 90 గంటల పని ఎవరిని ఉద్ధరించడానికి?

సమస్య



కందారపు మురళి

దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ వారానికి 100 గంటలు పని చేస్తున్నారని, మోడీలా కాకపోయినా దేశ కార్మిక వర్గం వారానికి 90 గంటలు పనిచేయాలని పిలుపునిచ్చిన 'మహాత్ములు' ఈ దేశంలో తయారయ్యారు. రోజుకు 12 నుంచి 15 గంటలు పని చేస్తే మన ఆర్థిక వ్యవస్థ పది లక్షల కోట్ల డాలర్లకు పెరుగుతుందని కొందరు వ్యాపారవేత్తలు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారు.

ఆమధ్య కేరళకు చెందిన అన్నా సెబాస్టియన్ అనే యువ చార్టెడ్ అకౌంటెంట్...పూణేలోని బహుళ జాతి కంపెనీలో చేరిన నాలుగు నెలలకే...పని ఒత్తిడిని తట్టుకోలేక అనారోగ్యం పాలై చనిపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని ఓ ఫైనాన్స్ కంపెనీలో పని చేసే తరుణ్ సేన అనే వ్యక్తి 45 రోజులు పాటు విశ్రాంతి తీసుకోకుండా పని చేసి మానసికంగా అలసిపోయాడు. చివరకు తనకు ఇచ్చిన టార్గెట్ ఒత్తిడిని భరించలేక బలవన్మరణానికి పాల్పడ్డాడు.

అసలు ఉద్యోగులు ఇన్నేసి గంటలు పని చేయగలరా? బలవంతంగా పని చేయించడం తప్పనిసరా? చట్టాలు ఏం చెబుతున్నాయి? అనే విషయాలను పరిశీలిద్దాం.

ఫ్యాక్టరీస్ చట్టం-1948 ప్రకారం రోజువారీ పనిగంటలు గరిష్ఠంగా 9 గంటలు. వారంలో పని గంటలు గరిష్ఠంగా 48 గంటలు. ప్రతి ఐదు గంటలకు అరగంట విరామం కచ్చితంగా తీసుకోవాలి. ఓవర్ టైం అయితే దీనికి ఆదనంగా చెల్లింపులు ఉండాలి. షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం ప్రకారం రోజువారీ పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలు, వారంలో 48 గంటలకు పరిమితం. ఓటీతో కలిపి 50 నుంచి 60 గంటలకు లోబడి ఉండాలి.

> **అసలు ఉద్యోగులు ఇన్నేసి గంటలు పని చేయగలరా? బలవంతంగా పని చేయించడం తప్పనిసరా? చట్టాలు ఏం చెబుతున్నాయి? అనే విషయాలను పరిశీలిద్దాం. ఫ్యాక్టరీస్ చట్టం-1948 ప్రకారం రోజువారీ పనిగంటలు గరిష్ఠంగా 9 గంటలు. వారంలో పని గంటలు గరిష్ఠంగా 48 గంటలు. ప్రతి ఐదు గంటలకు అరగంట విరామం కచ్చితంగా తీసుకోవాలి. ఓవర్ టైం అయితే దీనికి ఆదనంగా చెల్లింపులు ఉండాలి.**

ఫ్యాక్టరీస్ చట్టం తరహాలోనే తప్పనిసరిగా విరామం ప్రతి ఐదు గంటలకు ఒకసారి ఇవ్వాలి. ఇది ప్రస్తుత చట్టం కాగా లేబర్ కోడ్‌ల పేరుతో పై చట్టాలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది.

మారిన చట్టాల ప్రకారం, లేబర్ కోడ్ రోజువారీ పని గంటలు 12 గంటల వరకూ ఉండొచ్చని చెబుతున్నది. వారంలో పనిగంటలు 48 గంటలు అంటున్నది. ఒక త్రైమాసికంలో ఓవర్ టైం 125 గంటల వరకు ఉండొచ్చని లేబర్ కోడ్‌లలో పేర్కొన్నారు.

రోజుకు 8 గంటల పని మాత్రమేనని చట్టాలు చెబుతున్నా, యాజమాన్యాలు లెక్కచేయకుండా 12 నుంచి 15 గంటలు పని చేయిస్తున్నాయి. రోజుకు 12 గంటలు పని చేయించవచ్చని చట్టమే చెబితే యాజమాన్యాలు మరింత రెచ్చిపోయి కార్మికులను దోపిడీ చేస్తాయనేది నిర్వివాదాంశం.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వందేళ్ల కిందట కార్మిక వర్గం ఎదుర్కొన్న పరిస్థితులను తిరిగి పునరావృతం చేస్తున్నది. లేబర్ కోడ్‌లలో ఉన్న సారాంశం ఇదే.

పని గంటల పెంపును, లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకిస్తూ మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టాలని జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.



పని గంటలు పెంచడం వల్ల కార్మికుల సమర్థత, నాణ్యత దెబ్బ తింటాయని, దేహానికి విశ్రాంతి తప్పనిసరి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ వ్యాఖ్యానించారు. ఎన్ని గంటలు పని చేశామన్న దానిపై కాకుండా ఎంత నాణ్యతతో పని చేశామన్న దానిపైనే ఉత్పాదకత ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు. మనం ఎప్పుడు అలసిపోతామనేది మన శరీరం చెబుతుందని, అలసిపోయినప్పుడు విశ్రాంతి తప్పనిసరి అంటారామె. కోవిడ్ అనేక గుణపాఠాలు నేర్పించినా పాలకులలో మార్పు రాకపోవడం విచారకరమన్నారు. పని గంటల పెంపుకు తాను వ్యతిరేకమని ఆమె ప్రకటించారు.

ప్రముఖ ఆర్థికవేత్త ప్రభాత్ పట్నాయక్ తన అభిప్రాయాలు వెల్లడిస్తూ ఒక పథకం ప్రకారం ప్రపంచంలోని వివిధ దేశాల్లో పనిగంటల పెంపుకై తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అందులో భారతదేశం కూడా ఒకటని అన్నారు.

భారత దేశంలో మంచి ఉద్యోగాలకు కొరత ఏర్పడిందని ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ చేసిన వ్యాఖ్యానాలను ఆయన గుర్తు చేస్తున్నారు. దేశంలో అత్యంత హీనంగా వేతనాలు చెల్లించే ఉద్యోగాలు ఉన్నాయని వాటి గురించి రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు పదేపదే మాట్లాడుతున్నారని, అత్యున్నత చదువులు చదువుకొని చాలీచాలని వేతనాలతో సామాన్యమైన ఉద్యోగాలు చేపట్టడం ఏ రకమైన నీతి అని ఆయన ప్రశ్నించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్య, పని గంటల పెంపు వంటి అంశాలు పరస్పర సంబంధం కలిగినవిగా ఆయన విశ్లేషించారు.

పని గంటలు పెరగటం వల్ల 50 శాతం మంది నిరుద్యోగులవుతారు. కోట్లాదిమందికి ఉద్యోగాలు తగ్గిపోవటం వల్ల కొనుగోలు శక్తి తగ్గుతుంది. ప్రజలకు ఆదాయం తగ్గటంతో సరుకులు అమ్ముడుపోక మాంద్యం నెలకొంటుంది. పరిశ్రమలు మూతపడతాయి.

వారానికి 90 గంటల పని వల్ల కార్మికులు, ఉద్యోగులు 10 సంవత్సరాల లోనే అశక్తులై రోగాల బారినపడి పని చేయలేని స్థితికి చేరతారనేది నిపుణుల అభిప్రాయం. కార్మికుల సగటు జీవితకాలం 10 సంవత్సరాల పైగా తగ్గుతుంది. తమ లాభాలు మాత్రమే చూసుకునే వారు...దేశాభివృద్ధిని, ప్రజల ఆరోగ్యాన్ని, ఉపాధిని దెబ్బ తీసే వాదనలు చేస్తున్నారు. వీరిని దేశభక్తులని చేసే వాదనలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది.

/ వ్యాసకర్త సిఐటియు ప్రధాన కార్యదర్శి, తిరుపతి/

కవనం

చెమట చుక్కలు!

తూరుపు ఖాయంగా తెలవారినట్టు
శుభ్రతకు ఊపిర్లు పోసే తొలికిరణాల్లా
వీధుల్లో సఫాయిల సిపాయిదళం
చీపుర్లతో కవాతు మొదలెట్టకపోతే
అపరిశుభ్రత హస్తాల్లో బందిఖానా తప్పదు!
వేకువ చెమట బిందువులొక్కరోజు
ఉదయించకపోతే ముక్కుపుటాలు
బద్దలయ్యే చీకట్లలో మగ్గిపోక తప్పదు!
చెత్తా చెదారంలో బందీ ఐన రోడ్లను
నవ్వు ముఖాల్లా విముక్తం చేసి పెట్టకపోతే
ఇళ్ళ ముందు ఉదయసంధ్యారాగాలేవీ?
బెంగలాంటి చెత్తను చిరునవ్వుతో స్వీకరించి
మనని, మన నివాసాలని తేలిక పర్చి
సుగంధమూర్తులై ఆశీర్వదించకపోతే
దైనందిన జీవితం స్వచ్ఛదనపు పట్టాలెక్కేదెలా?
స్వేద సంద్రాల్లో ఈదుతూ సేకరిస్తున్న
వ్యర్థాల్ని వ్యానుల్లో నింపుతూ
నాసికా పుటాలు బద్దలైపోయే దుర్గంధాల్ని
గరళ కంఠాల్లో దిగమింగుతూ ఎంతటి
వారికైనా శుభ్రత వరమివ్వగల అట్టడుగు
ఆపద్బాంధవులు వాళ్ళు...
వాళ్ళ చేతులకే మురికి తప్ప
మనసుల్లో ఏ కల్మషమూ ఉండదు
వాళ్ళు చెత్త ఊడ్చి తీసికెళ్లే
మనుషులే తప్ప చెత్త మనుషులేం కాదు!

- భీమవరపు పురుషోత్తమ్,
రాజమండ్రి. సెల్ : 9949800253

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

బహిరంగ ప్రకటన

ICICI Bank శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కార్యాలయం నం.201-బి, 2వ అంతస్తు, రోడ్డు నం.1 ప్లాట్ నం.బి3, డబ్ల్యుఐఎఫ్ఐటి పార్క్, వాంగిల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, థానా (వెస్ట్)-400604.

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారుల పేరు (లోన్ అకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ చిరునామా	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	నూతక్కి రత్నవేణి/ మురళీమోహన్ అంజయ్య నూతక్కి/ **(LBBRD00004228081/ LBBRD00005703565)** మరియు ఎ-629, సోమ్నాథ్ నగర్ 2, రవి పార్క్ చార్ రాస్తా వద్ద, తర్సాలి, వడోదర-390009.	ఫ్లాట్ నం.202, 2వ అంతస్తు, టవర్-సి, వక్రతుండ్ రెసిడెన్సీ, ధన్యవి తర్సాలి క్రాసింగ్, ఆర్.ఎస్.నం.16/1 మరియు 16/2, టి.పి.ఎస్.నం.38, ఎఫ్.పి.నం.11/1 మరియు 11/2, ఉమా విద్యాలయ వద్ద, తర్సాలి, వడోదర-390010.	April 05, 2025 Rs. 19,10,048.85/-	08/01/ 2025

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది : 29 ఏప్రిల్, 2025
ప్రదేశం : గుంటూరు (విజయవాడ)

అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance **నమోదిత కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాష్ స్క్వేర్, గురునానాక్ కాలనీ, రెవెన్యూ వార్డు నం.2, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007

ఏదైతే
దిగువసంతకందారు అయిన ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత పేరు/ లోను అకౌంట్ నంబరు	ఆస్తి వివరణ / స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	కొండూరు సునీల్ (రుణగ్రహీత), కొండూరు అనురాధ (సహ-రుణగ్రహీత) వస విఐపైప్స్ LHVJW00001423715	డో.నం.42-55-13, ఆర్ఎస్ నం.17పి, సబ్ డివిజన్ ఆర్ఎస్ నం.17/1, కొత్త మూల్యాంకనం నం.1073056544, గంగానమ్మ గుడి వద్ద, అజిత్ సింగ్ నగర్, విజయవాడ 17/1 విజయవాడ ఆంధ్రప్రదేశ్-520015.(రిఫ్.ఎల్ఎఎన్. నం.LHVJW00001423715) హద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.1358, దక్షిణం : మున్సిపల్ రోడ్డు, తూర్పు : ప్లాట్ నం.1364, పడమర : ప్లాట్ నం.1360/ స్వాధీనతా తేది: 23-ఏప్రిల్-2025	13-04-2023 Rs. 49,34,292/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 28 ఏప్రిల్, 2025, ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

జెఎమ్ ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ — స్వాధీనత నోటీసు

JM FINANCIAL HOME LOANS
నమోదిత కార్యాలయం : 3వ అంతస్తు, సౌఫిష్ ఐటి పార్క్, ప్లాట్ నం.68ఇ, ఆఫ్ దత్తా పడ రోడ్డు, టాటా స్టీల్ ఎదురు, బోరివలి (ఈ), ముంబై-400 066

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద (అనుబంధం 4)
ఏదైతే, దిగువసంతకందారుడు జెఎమ్ ఫైనాన్స్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (ఇక మీదట జెఎమ్ఎఫ్‌హెచ్ఎల్ఎల్ గా సూచించబడింది) యొక్క అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు ఇక్కడ దిగువ పేర్కొన్న నోటీసు రిసిప్ట్ తేది నుండి 60 రోజులలోపు చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, సెక్యురిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(1)తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద నా అధికారాలు అధ్యాయనం చేస్తూ ఇక్కడ దిగువ వివరించిన ఆస్థిని దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనదని ప్రత్యేకంగా రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తం మరియు దానిపిమ్మట వడ్డీ జెఎమ్ఎఫ్‌హెచ్ఎల్ఎల్ యొక్క చార్జ్‌కు లోబడి జరుపవచ్చును.

రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ చిరునామా మరియు లోన్ నం.	సెక్యూర్డ్ అసెట్స్ (స్థిరాస్తి) వివరణ	1. స్వాధీనత తేది 2. డిమాండ్ నోటీసు తేది 3. బకాయి మొత్తం రూ.లో
1. శ్రీ.లింగిశెట్టి శివప్రసాద్, 2. శ్రీమతి.లింగిశెట్టి లక్ష్మీరమాదేవి లోన్ అకౌంట్ నం.: **LGNT23000050339**	పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి ఉపజిల్లా, సత్తెనపల్లి మండలం, గుడిపుడి గ్రామ పంచాయతీ ఏరియా, గుడిపుడి గ్రామం డో.నం.362-1ఎ2ఎ, సైట్ విస్తీర్ణం ఎ.లు. 22-22 సెంట్లు. బయట పరిధి 193 చ.గ.లు. దీని ఆర్‌సిసి దాబా ఇంటి బేరింగ్ డో.నం.4-228/బి 800 చ.అ.లు. మూల్యాంకనం నం.461 ఆస్తి ఉన్న హద్దులు : తూర్పు : కంచర్ల గోపయ్య ఇల్లు, దక్షిణం : ఆర్ అండ్ బి రోడ్డు, పడమర : లింగిశెట్టి సాంబశివరావు ఇల్లు, ఉత్తరం : లింగిశెట్టి హనుమంతు ఇల్లు.	1. 24.04.2025 2. 06.02.2025 3. 05-ఫిబ్రవరి-2025 నాటికి రూ.12,94,411/- (పన్నెండు లక్షల తొంభై నాలుగు వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మాత్రమే)

జెఎమ్ ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ తరఫున
సం/-
అధీకృత అధికారి
తేది : 29.04.2025
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — బెంజ్ సర్కిల్ శాఖ

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
బెంజ్ సర్కిల్ శాఖ, సితార టవర్స్, యన్.సి.బి.యన్ కాలని, విజయవాడ-520010. ఫోన్: 9326716091, E-mail:ubin0816094@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9(1) ప్రకారం. ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్దతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది: 15-05-2025 **సమయం:12:00 Pm నుండి 5:00 Pm వరకు**

1) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ పద్మావతి జనరల్ ట్రేడర్స్ ప్రొ.జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి 2) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డి,** డోర్ నెం. 41/25/1, బైరెడ్డి వారి స్ట్రీట్, కృష్ణలంక, విజయవాడ-13.
స్థిరాస్తి వివరములు: కృష్ణా జిల్లా, గన్నవరం మండలం గన్నవరం సబ్‌రిజిష్టరి, మడలవారిగూడెం పంచాయితీ, సూరంపల్లి గ్రామం & సూరంపల్లి శివారులో ఆర్.యస్.నెం.388/10, 388/11 2.18 సెంట్ల ఇళ్ళస్థలంలో విస్తీర్ణంలో 166.66 చ॥గ॥ల లేదా 139.37 చ॥అ॥ల స్థలం (ప్లాట్ నెం.18) శ్రీ జక్కిరెడ్డి నాగిరెడ్డి తండ్రి. జె. అంజిరెడ్డికి చెందిన ఆస్తి ఈ దిగువ హద్దులలో తూర్పు: ప్లాట్ నెం.21- 30అ॥ దక్షిణం: ప్లాట్ నెం.19- 50అ॥ పశ్చిమం:30అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.17- 50అ॥. సేల్ డీడ్ నెం.1836/2013 తేది: 21-03-2013
ది. 27-11-2023 నాటికి **రూ॥ 10,18,216/-** (పది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల పదహారు రూపాయిలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 7,50,000/- **ధరావత్తు ధర రూ. 75,000/-**

2) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **2) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, హెచ్.నెం.బి-18,విజయనగర్,షుగర్ కాలనీ, గంగాపూర్ గ్రామం గడగ్ జిల్లా,కర్నాటక, **3) శ్రీ పసుమర్తి రాజేష్,** తండ్రి: వెంకట దుర్గ సుబ్రహ్మణ్యం, **4) శ్రీమతి పసుమర్తి సాయి సంగీత,** భర్త: శ్రీ పి. రాజేష్, ఫ్లాట్ నెం.యస్-1, 2వ అంతస్తు, శ్రీ సాయి రెసిడెన్సీ, యస్.బి.ఐ రోడ్డు, బాపులపాడు మండలం, కృష్ణాజిల్లా.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం వద్ద ఉన్న ఆర్ ఎస్.185/1ఏ మరియు 186/1ఏ లో 639 చ.గ మొత్తం విస్తీర్ణంలో 72 చ.గ అవిభక్త వాటా: తూర్పు: చిన్న సీతామహాలక్ష్మి స్థలం,దక్షిణం: పంచ్యాత్ రోడ్, పశ్చిమం: పంచ్యాత్ రోడ్, ఉత్తరం: కంటమనేని మాధవి లత స్థలము. షెడ్యూల్-బి: ఒక అసంపూర్తి ఫ్లాట్ ఎస్-1, "శ్రీ సాయి రెసిడెన్సీ" రెండవ అంతస్తులో 1149 చ.అ.ల ప్లింత్ వైశాల్యం మరియు షెడ్యూల్-ఏ లో చూపిన స్థలంలో నిర్మించబడిన 191 చ.అ సాధారణ ప్రాంతం: తూర్పు: ఓపెన్ టూ స్కై, తదుపరి ఫ్లాట్ ఎస్-2 దక్షిణం: ఓపెన్ టూ స్కై, పశ్చిమం: ఓపెన్ టూ స్కై, ఉత్తరం: సాధారణ కారిడార్ మరియు ఓపెన్ టూ స్కై.
ది. 31-03-2021 నాటికి **రూ॥ 19,80,992.36** పై (పంతొమ్మిది లక్షల యనభై వేల తొమ్మిది వందల తొంభై రెండు మరియు ముప్పై ఆరు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 15,84,000/- **ధరావత్తు ధర రూ. 1,58,400/-**

3) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ షేక్ కరిముల్లా,** తండ్రి: షేక్ బయాజీద్ వలీ మరియు **2) శ్రీమతి బుష్రా ఇఫ్షాత్,** భర్త: షేక్ కరిముల్లా, యద్దనపూడి వారి వీధి, విద్యాధరపురం, విజయవాడ-12.
స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఏ: కృష్ణాజిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ ప్రాంతం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ కార్యాలయం, కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, చిన్నఅవుటపల్లి గ్రామపంచాయతీ ప్రాంతం, ఆర్.యస్.నెం.151/2లో మొత్తం 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥లలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిశ్చిత ఉమ్మడి కుడి ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి, **దక్షిణం:** డాక్టర్ లంకా వెంకటేశ్వరరావు భూమి ఆస్తి, **పడమర:** పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** మద్దినేని వెంకయ్య భూమి ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 5178.80 చ॥గ॥లు లేదా 4330.15 చ॥మీ॥ల విస్తీర్ణంలో 48 చ॥గ॥లు లేదా 40.134 చ॥మీ॥ల అవిభాజ్య వాటాలో గల నివాస ఉమ్మడి స్థలం. **షెడ్యూల్-బి:** పైన పేర్కొన్న షెడ్యూల్‌లో "శ్రీ రామ్స్ గోల్డెన్ నెస్ట్" పేరుతో నిర్మించిన ఆర్.సి.సి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో జైత్రి బ్లాక్ మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.జె.డి-5 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.పై నాలుగు సరిహద్దుల మధ్య 1650 చ॥అ॥ల (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియా, స్కూటర్ పార్కింగ్ ఏరియా) అన్ని సౌలభ్య హక్కులతో.
ది. 01-02-2019 నాటికి **రూ॥ 36,54,676.80** పై (ముప్పై ఆరు లక్షల యాభై నాలుగు వేల ఆరు వందల డెబ్బై ఆరు మరియు యనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 18,45,000/- **ధరావత్తు ధర రూ. 1,84,500/-**

4) **ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా: 1) శ్రీ యద్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **2) శ్రీమతి యద్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యద్ల శ్రీను, 56-6-10/4, మారుతీ కాలనీ, పటమట, విజయవాడ-10. & ఎఫ్.నెం.301, 2వ అంతస్తు, శ్రీ మారుతీ ప్లాజా, కానూరు, విజయవాడ-7. **3) శ్రీ యద్ల శ్రీను (దరఖాస్తుదారుడు),** తండ్రి: వై సత్యనారాయణ, **4) శ్రీమతి యద్ల రామలింగేశ్వరి (సహ దరఖాస్తుదారు),** భర్త: యద్ల శ్రీను, ఎఫ్ నెంబర్-301 2వ ఫ్లోర్ శ్రీ మారుతీ ప్లాజా,కానూరు,విజయవాడ-7, **5)శ్రీ యద్ల వంశీ సాయి (దరఖాస్తుదారు-విద్యా రుణం),** తండ్రి: యద్ల శ్రీను, **6) శ్రీ యద్ల శ్రీను (సహ-దరఖాస్తుదారు-విద్యా రుణం),తండ్రి:**వై సత్యనారాయణ, 57-12-6/1, ఎఫ్.నెం.236, 2వ అంతస్తు, ప్రియా చిల్డ్రన్ హాస్పిటల్ దగ్గర,న్యూ పి&టి కాలనీ,పంటకాలువ రోడ్, పటమట, విజయవాడ-10.
స్థిరాస్తి వివరములు: షెడ్యూల్ ఏ:కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట సబ్ రెజిస్ట్రార్, పెనమలూరు మండలం, కానూరు గ్రామం ఆర్.ఎస్.18/5, ఆర్ ఎల్ పీ.96/2011,ఆర్.ఎస్.18/5(పీ), ప్లాట్ నెం.11,12తో మొత్తం విస్తీర్ణం 476.66 చదరపు గజాల స్థలం: తూర్పు: యర్రంశెట్టి దేవి లలితాంబ ఆస్తి-78చ.అ, దక్షిణం: కలిదిండి వెంకాయమ్మ ఆస్తి-55చ.అ, పశ్చిమం: దేవరాజుగట్టు నాగశివకుమార్ ఆస్తి ఇతరులు-78చ.అ రోడ్డులో 58చ.అ పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య మొత్తం 476.66 చ.గ.లు లేదా 398.54 చ.మీ.ల విస్తీర్ణంలో 38 చ.అ.లు లేదా 31.77 చ.అ ఫ్లాండ్ యొక్క అవిభక్త పేర్కొనబడని ఉమ్మడి వాటా అన్ని సౌలభ్యం హక్కులతో కలిపి. **షెడ్యూల్ బి:** పైన పేర్కొన్న మొత్తం షెడ్యూల్-ఏ లో "శ్రీ మారుతి ప్లాజా" పేరుతో మరియు శైలిలో ఒక అపార్ట్‌మెంట్‌లు నిర్మించబడ్డాయి, దీనిలో ఫ్లాట్ నెం.301,2వ అంతస్తులో యద్ల రామలింగేశ్వరి,భర్త:యద్ల శ్రీను సేల్ డీడ్ నెం.7750/2012 తేదీ.05-11-2012,ఎస్.ఆర్.ఓ పటమట సరిహద్దులు: : తూర్పు:ఓపెన్ టూ స్కై,దక్షిణ:ఓపెన్ టూ స్కై,పశ్చిమ:ఓపెన్ టూ స్కై,ఉత్తరం:ఓపెన్ టూ స్కై(రోడ్ సైడ్). పైన ఉన్న నాలుగు సరిహద్దుల మధ్య 746చ.అ.,(ప్లింత్ ఏరియా 157చ.అ.,కామన్ ఏరియా 100చ.అ.అడుగులు,కార్ పార్కింగ్ ప్రాంతం దాని అన్ని సౌలభ్యం హక్కులతో.
ది. 02-03-2023 నాటికి **రూ॥ 26,76,400.67** పై (ఇరవై ఆరు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. 19,08,000/- **ధరావత్తు ధర రూ. 1,90,800/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **https://baanknet.com**. and **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు.అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. **9326716091 (M)**, బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0816094@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటిసుగా పరిగణించవలెను.

తేది : 28-04-2025
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

9.14 అగ్రిమెంటు ఏమైంది?

- 9 ఏళ్ల దాటినా ఇప్పటికీ పూర్తి కాలేదు
- పూలింగు 2.0తో మా భూముల పరిస్థితి ఏమిటి
- రాజధాని రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజధాని పరిధిలో ప్రభుత్వం రెండోదశ పూలింగుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో గతంలో భూములిచ్చిన రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. 2015లో తమ భూములు తీసుకునే సమయంలో సిఆర్‌డిఎతో చేసుకున్న ఒప్పందం ప్రకారం మూడేళ్లలో ప్లాట్లు, లేఅవుట్లు అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటికీ అతీగతీ లేదని ఆందోళన చెందుతున్నారు. కనీసం అభివృద్ధి చేయకుని ఇళ్లు కట్టుకునేందుకు కూడా అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. రాజధాని పరిధిలో 2019 అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి మొత్తం 53,748 ఎకరాలు, వాటిల్లో గ్రామాలు, కాలువలు అన్నీ కలిపి 15,166 ఎకరాలు, పూలింగు కింద వచ్చే ప్రైవేటు భూమి 38,581 ఎకరాలు, పూలింగుకు ఇచ్చింది 34,094 ఎకరాలు. అనంతరం అభ్యంతరాలు, విచారణ అనంతరం కొంత భూమి కలిసింది. పూలింగు ప్రక్రియ చేపట్టే ముందు 2014 డిసెంబర్ 8వ తేదీన ప్రభుత్వం ప్రకటన అనంతరం 2015 జనవరి ఒకటో తేదీన పూలింగు చట్టాన్ని విడుదల చేశారు. చట్టంలో పేర్కొన్న విధంగా సెక్షన్ 43, సబ్ సెక్షన్ 5 ప్రకారం రైతుల నుండి వేర్వేరు ఫారాల రూపంలో భూములను సమీకరించారు. దీని ప్రకారం ఫారం 9.1 పూలింగు భూమి ఎంత అనే ప్రకటన ఇచ్చారు. 9.2 అభ్యంతరాలు, 9.3 అంగీకారం, 9.4 మొత్తం భూమి ఎంతుందనే ప్రకటన, 9.5 ఫారం ప్రకారం విచారణ అనంతరం రాజధానికి ఎంత భూమి వస్తే ఉందనే ప్రకటన చేశారు. అక్కడ నుండి రికార్డుల పరిశీలన, కలెక్టర్ల ప్రకటన, తీసుకున్న దరఖాస్తులు ఖరారు చేసి వాటికి తదుపరి ఫారాలు ఉన్నాయి. వీటిలో చివరిగా 9.14 అగ్రిమెంటు (జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ) ఫారం రైతుల నుండి సంతకాలు తీసుకున్నారు. ఈ ఫారంలోనే రైతుల నుండి సిఆర్‌డిఎ సంక్రమించిన భూములను ఏమైనా చేసుకుంటామని, అడిగేందుకు వీలులేని విధంగా ప్రకటన పొందుపరిచారు. దీంతోపాటే రైతులకు తిరిగి ఇవ్వనున్న భూములు నివాస, వాణిజ్య ప్లాట్లు మూడేళ్లలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. 2015 ఫిబ్రవరి 28 నాటికి పూలింగు ప్రక్రియను ముగించారు. అంటే 2018 మార్చి ఒకటి నాటికి ప్లాట్లను పూర్తి అభివృద్ధి చేసి ఇవ్వాల్సి ఉంది. 2019 వరకూ అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ఆ మేరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. కొన్ని పనులు చేసినా రైతుల ప్లాట్ల విషయంలో ముందడుగు వేయలేదు. అనంతరం 2019లో జరిగిన ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. సుమారు తొమ్మిదేళ్ల తరువాత ఇప్పుడు రెండో విడత పూలింగు అనడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బహిరంగంగా ప్రకటనలు చేయొద్దని అనుకుంటున్నట్లు తెలిసింది. 9.14 అగ్రిమెంటు విషయంలో తమకు న్యాయం జరగలేదని, వైసిపి ప్రభుత్వ హయాంలో రైతులు కోర్టులో పిటీషన్లు కూడా దాఖలు చేశారు. ఈ విషయంపై ఐదేళ్ల కాలంలో రైతులు సమావేశాలు చర్చించినట్లు తెలిసింది.

Paper Publication
[Substituted Service]
FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/793/2019 **01.04.2025**
Canara Bank, SME Branch, Patamata, Vijayawada, Krishna District.
Versus
M/s Aswini Industries & another

To,
(CD-1) M/s Aswini Industries, Rep. by its Prop. Sri. SV Hari Chandra Mohan, S/o Sri. SV Nageswara Rao, Plot No. 25-78, Kabela Industry Aea, RR Nagar, Vijayawada, Krishna District- 520001.
(CD-2) Sri. SV Hari Chandra Mohan, S/o Sri. SV Nageswara Rao, Plot No. 25-78, Kabela Industry Area, RR Nagar, Vijayawada, Krishna District-520001.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in **OA/181/2018** for an amount of **Rs. 29,60,848.46 Ps (Rupees twenty nine lakhs sixty thousand eight hundred forty eight and forty six paisa only)** (in which Rs. 6,74,083.46 Ps under OD account with further interest @ 10.75% p.a and Rs. 22,86,765/- under Term Loan account with further interest @ 10.90% p.a) along with pendentelite and future interest compounded with monthly rests from the date of application i.e. 30.01.2018 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts and Bankruptcy Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **28.04.2025** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
6. Attention is invited to **Rule 16** of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 01st April 2025)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అసెట్ రికవరీ బ్రాంచ్ (79170)

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
అసెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001. ఈ-మెయిల్: arb.vijayawada@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సప్తగిరి గ్రామీణ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 & 9 తో చదువుకోవల్సిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ.19,65,653/-** (అక్షరాలా పంతొమ్మిది లక్షల అరవై ఐదు వేల ఆరు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీని సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా మా **కంకిపాడు బ్రాంచికు** చెల్లించవలసిందిగా సదరు ఆస్తి యొక్క ఋణగ్రహీత మరియు తనఖాదారు అయిన **1.శ్రీమతి ఉప్పలదిన్నె రాజేశ్వరి,** భర్త: ఉప్పలదిన్నె సుబ్రహ్మణ్యం, హెచ్.నెం. 42-27-50, బ్లాక్ నెం.19బి, పాత వాటర్ ట్యాంక్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ (అర్బన్), ఎన్.టి.ఆర్ జిల్లా, పిన్‌కోడ్-520015 **(ఋణగ్రహీత). 2. శ్రీ ఉప్పలదిన్నె సుబ్రహ్మణ్యం,** తండ్రి: ఉప్పలదిన్నె శేషు, హెచ్.నెం. 42-27-50, బ్లాక్ నెం. 19బి, పాత వాటర్ ట్యాంక్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ (అర్బన్), ఎన్.టి.ఆర్ జిల్లా, పిన్‌కోడ్-520015. **(హామీదారు)** వారిని కోరుతూ **ది. 01-02-2025**వ తేదిన నాడు ఒక డిమాండ్ నోటీసును జారీ చేశారు.
ఆస్తి యొక్క ఋణగ్రహీత / హామీదారు / తనఖాదారులు చెల్లించిన మొత్తం **రూ. 50,000/-**.

ఋణగ్రహీతలు / హామీదారు / తనఖాదారులు సదరు మొత్తాన్ని చెల్లించనందున ఆస్తి యొక్క ఋణగ్రహీతలు / హామీదారు / తనఖాదారులకి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **ది.23-04-2025**న స్వాధీనపర్చుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీతలు / హామీదారు / తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరిక చేయడమైనది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు. మరియు సదరు ఆస్తితో జరిపే ఏదేని లావాదేవీలు **ది. 23-04-2025** నాటికి **రూ. 19,52,689/-** (అక్షరాలా పంతొమ్మిది లక్షల యాభై రెండు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది రూపాయి మాత్రమే) మొత్తానికి మరియు దాని మీద **ది. 24-04-2025** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు వగైరాలకు **సప్తగిరి గ్రామీణ బ్యాంక్, కంకిపాడు బ్రాంచి** యొక్క ఛార్జికి లోబడి ఉంటుంది.

స్థిరాస్తి వివరములు:

భద్రతా ఆసక్తి సృష్టించబడిన ఆస్తుల యొక్క ఈ నిర్దిష్ట వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి :
తనఖా ఆస్తులు: జిల్లా: ఎన్.టి.ఆర్, **సబ్‌జిల్లా:** ఎన్.టి.ఆర్, **మండలం:** విజయవాడ (అర్బన్), **గ్రామం:** ప్లాట్ నెం.460 భాగం, బ్లాక్ నెం. 53ఏ, మున్సిపల్ వార్డు నెం.21/3, ముత్యాలంపాడు గ్రామం, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, **ఆస్తి స్వభావం:** ఇంటి స్థలం మరియు అందు గల రెండు అంతస్తుల భవనం, **సర్వే నెం మరియు డి.నెం:** ఆర్.ఎస్.నెం.17/1 మరియు డి.నెం.42-70-8బి, **కొలతలు:** భూమి విస్తీర్ణం: 44 చ.గ.లు లేదా 36.79 చ.మీ.ల ఇంటి స్థలం మరియు రెండు అంతస్తుల భవనం, **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.460 భాగం, **దక్షిణం:** ప్లాట్ నెం.477 భాగం, **పడమర:** ప్లాట్ నెం. 460 భాగం, **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు. **తనఖాదారు పేరు & డాక్యుమెంట్ నెం:** శ్రీమతి ఉప్పలదిన్నె రాజేశ్వరి, డాక్యుమెంట్ నెం. 7181/2019, ఎస్.ఆర్.ఓ కంకిపాడు.

తేది: 23-04-2025 అధీకృత అధికారి
ప్రదేశము: కంకిపాడు సప్తగిరి గ్రామీణ బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
నున్న బ్రాంచి : మెయిన్ రోడ్డు, నున్న, విజయవాడ రూరల్.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ **సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నున్న బ్రాంచి** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, నిర్మాణాత్మకంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నున్న (14441) శాఖ వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 15-05-2025న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది ఈ-ఆక్షన్‌కి ముందు వరకు**

ఇ-వేలం తేది & సమయం : 15-05-2025, మ॥ 12.00గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

1) ఋణగ్రహీత / హామీదారుల వివరములు : 1) ఎస్.వి.ఆర్. ఇండస్ట్రీస్, ఆర్.ఎస్.నెం. 110/1, గెయిల్ గ్యాస్ కంపెనీ దగ్గర, చొప్పరమెట్ల గ్రామం, ఆగిరిపల్లి, ఏలూరు జిల్లా, ఏపి - 521211. **2) శ్రీ యలవర్తి రవి,** తండ్రి : గాబ్రియేల్, డోర్ నెం. 42-51-17, పాత అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015. **3) యలవర్తి వీరమ్మ,** భర్త : యలవర్తి రవి, డోర్ నెం. 42-51-17, పాత అజిత్‌సింగ్ నగర్, విజయవాడ - 520015.
బకాయి మొత్తం : ది. 31-03-2025 నాటికి రూ. 23,26,631.00/- (అక్షరాలా ఇరవై మూడు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల ముప్పై ఒక్క రూపాయి మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ యలవర్తి రవి, తండ్రి : గాబ్రియేల్ గారి పేరిట ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, చొప్పరమెట్ల గ్రామం, గెయిల్ గ్యాస్ కంపెనీ దగ్గర, ఆర్.ఎస్.నెం. 110/1 వద్ద 968 చ॥గ॥ల నాన్ అప్రూవ్డ్ లేఅవుట్ ఖాళీ భూమి, వ్యవసాయ భూమి మరియు ఇండస్ట్రియల్ ఏరియా. **హద్దులు : తూర్పు :** కె. తిరుపతిరావు గారి ఆస్తి, **పడమర :** డొంక, **దక్షిణం :** యం. ముక్తేశ్వరరావు గారి ఆస్తి, **ఉత్తరం :** ఆర్. సాంబశివరావు గారి ఆస్తి. సేల్ డీడ్ నెం. 2114/2014.

రిజర్వు ధర : రూ. 12,20,000/- ధరావత్తు : రూ. 1,22,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. **అధీకృత అధికారి** గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తులపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం బ్రాంచి హెడ్ మొబైల్ నెం. **9959797308,** బ్రాంచి Mail ID **:ubin0814440@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

తేది : 28-04-2025 అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ముంబయి దాడుల నిందితుడు రాణా కస్టడీ పొడిగింపు

న్యూఢిల్లీ : ముంబయి ఉగ్రదాడుల కేసులో సూత్రధారి తహవ్వుర్ రాణా ఎన్ఐఎ కస్టడీని ఢిల్లీ కోర్టు మరో 12 రోజులు పొడిగించింది. 18 రోజుల కస్టడీ ముగియడంతో రాణాను ఎన్ఐఎ ప్రత్యేక కోర్టులో సోమవారం హాజరు పరిచారు. రాణా కస్టడీని మరో 12 రోజులు పొడిగిస్తూ జడ్జి చందర్‌జిత్ సింగ్ ఆదేశించారు. ఈ దాడుల ప్రధాన కుట్రదారుడు డేవిడ్ కొలెమన్ హెడ్లీ అలియాస్ దావూద్ గిలానీకి సన్నిహితుడు, అమెరికా పౌరుడైన రాణాను ఏప్రిల్ 10న భారత్‌కు తీసుకువచ్చారు. కుట్ర పూర్తి పరిధిని తెలుసుకునేందుకు రాణా కస్టడీని పొడిగించాలని ఎన్ఐఎ కోరింది. 17 ఏళ్ల క్రితం జరిగిన ఈ దాడులకు సంబంధించి ఇతర తీవ్రవాదులతో, ఇతర నిందితులతో రాణాకు గల సంబంధాల గురించి దర్యాప్తు చేయాల్సిన అవసరం వుందని పేర్కొంది.

30న కలెక్టర్లకు విఆర్ఎల రాయబారాలు, ధర్నాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విఆర్ఎల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఈ నెల 30న కలెక్టర్లకు రాయభారాలు, ధర్నా కార్యక్రమాల్లో విఆర్ఎలు పెద్దయెత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎపి గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం పేర్కొంది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గట్టు వెంకన్న, కె ఉమామహేశ్వరరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విఆర్ఎలతో రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చేయిస్తున్న నైట్ డ్యూటీలను వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న విధంగా టైమ్‌స్కేల్ జీతాలు చెల్లించాలని, డిఎను జీతంలో కలపాలని, నామినీలను విఆర్ఎలుగా గుర్తించాలన్నారు.

అవుట్‌సోర్సింగ్ విధానంపై మంత్రివర్గ ఉపసంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ శాఖల్లో అవుట్‌సోర్సింగ్ సిబ్బంది నియామకానికి ప్రస్తుతం ఉన్న విధానాన్ని సమీక్షించేందుకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పురపాలకశాఖ మంత్రి పి నారాయణ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఈ ఉపసంఘంలో సభ్యులుగా నియమించారు. సాధారణ పరిపాలనాశాఖ ముఖ్య కార్యదర్శి (సర్వీసెస్ అండ్ హెచ్‌ఆర్ఎం) కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుత వ్యవస్థలో లోపాలను సవరించడం, ఫిర్యాదులను పరిశీలించటం, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బందితో సంప్రదింపులు జరపడం, ప్రస్తుతం ఉన్న వ్యవస్థ కంటే జవాబుదారీ తనంగా, మరింత సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటుచేయడం, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం తదితర అంశాలకు సంబంధించి సూచనలు, సలహాలను మంత్రివర్గ ఉపసంఘం అందించాల్సి ఉంది.

రాజధానిపై చట్టం చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

పారిశ్రామికవేత్తలు రావాలంటే వెనకడుగు వేస్తున్నారని వివరించారు. అందువల్లే అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని రైతులకు తెలిపారు. రాజధాని కోసం రైతులు ఉద్యమం చేశారని, వారందరినీ కాపాడుకుంటానని అన్నారు. కృష్ణానదిపై మూడు, నాలుగు వారధులు వస్తాయని, అవుటర్, ఇన్నర్ రింగురోడ్ల ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అదనపు పూలింగు వల్ల ధరలు పడిపోతాయని అపోహ పడొద్దని, రైతులకు, తనకు మధ్య ఎటువంటి దూరం ఉండదని గుర్తించాలని కోరారు. రైతుల త్యాగాలకు గుర్తుగా శాతవాహన కాలం నాటి చరిత్రతో కలిపి మ్యూజియం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రామ కంఠాల్లో ఉంటూ పట్టాలు లేనివారికి పట్టాలు ఇవ్వాలని కోరగా దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

కుటిల యత్నాలను తిప్పికొడతాం

- ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం
- భద్రత మా బాధ్యత కాకున్నా... సిఎంగా విఫలమయ్యా : ఒమర్ ఆవేదన

పహల్గాం మృతులకు నివాళులర్పిస్తున్న కాశ్మీర్ అసెంబ్లీ

శ్రీనగర్ : పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిపై జమ్ముకాశ్మీర్ శాసనసభ తీవ్ర దిగ్భ్రాంతిని, ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు ఓ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. మత సామరస్యాన్ని దెబ్బతీసి, అభివృద్ధిని అడ్డుకునే ఇలాంటి నీచమైన కుటిల యత్నాలను తిప్పికొట్టాలని ప్రతినబూనింది. సోమవారం జరిగిన శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఉప ముఖ్యమంత్రి సురీందర్ చౌదరి తీర్మానాన్ని ప్రవేశపెట్టగా దానిని సభ మూజువాణీ ఓటుతో ఆమోదించింది. సభా ప్రారంభానికి ముందు సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి దాడిలో మరణించిన వారికి నివాళి అర్పించారు.

తీర్మానంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పాల్గొంటూ, మన రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా వారి స్వస్థలాలకు పంపడంలో తాను విఫలమయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రిగా కూడా ఒమర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 'జమ్మూ కాశ్మీర్‌లో భద్రత కల్పించాల్సిన బాధ్యత ఇక్కడ ఎన్నికైన ప్రభుత్వానిది కాదు. అయితే నేను ఈ అవకాశాన్ని (ఉగ్రదాడి) ఉపయోగించుకొని రాష్ట్ర హోదా కోరను. పహల్గాం ఉగ్రదాడిని ఆసరాగా చేసుకొని నేను రాష్ట్ర హోదాను ఎలా కోరగలను?' అని ఆయన ప్రశ్నించారు. ఈ దాడి ప్రభావం యావత్ దేశంపై వుంటుందని అన్నారు. 'ఉత్తరం నుండి దక్షిణం వరకూ, తూర్పు నుండి పశ్చిమం వరకూ, అరుణాచల్ నుండి గుజరాత్... జమ్మూకాశ్మీర్ నుండి కేరళ... ఇలా ఈ దాడి ప్రభావం దేశం మొత్తంపై పడింది' అని ఆయన పేర్కొన్నారు. 21 సంవత్సరాల విరామం అనంతరం బైసరన్‌పై దాడి జరిగిందని ఆయన గుర్తు చేశారు.

అఖిలపక్ష భేటీకి మోడీ రాలేదేం?

- పహల్గాం ఉగ్రదాడి కన్నా.. ఓటు రాజకీయం ఎక్కువా?
- ప్రధానిపై ఖర్గే ఆగ్రహం

రాంచీ : పహల్గాం ఉగ్రదాడిపై చర్చించేందుకు ఇటీవల ఢిల్లీలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని ప్రధాని మోడీని కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. "అన్ని పార్టీల ముఖ్య నేతలు ఆ సమావేశానికి వచ్చారు. ప్రధాని మోడీ రాకపోవడం బాధాకరం. బీహార్‌లో రాజకీయ ప్రసంగం ఇవ్వడానికి మాత్రం ఈ నెల 24న మోడీ వెళ్లారు. అఖిలపక్ష సమావేశానికి హాజరై ప్రభుత్వం వద్దనున్న ప్రణాళికను ప్రధాని వివరించి ఉండాల్సింది. మా నుంచి ఎలాంటి సహకారం కావాలో అడిగి ఉండాల్సింది" అని ఖర్గే వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని జైపూర్‌లో కాంగ్రెస్ పార్టీ సోమవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' ర్యాలీలో ఆయన ప్రసంగించారు. "దేశం తర్వాతే పార్టీలు, మతాలు. దేశం కోసం అంతా ఏకమై నిలవాలి. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అందరూ సమర్థించాలి. కాంగ్రెస్ పార్టీ ఐకమత్యం గురించి చెబుతుంటే బిజెపి విభజనవాదంతో ముందుకుపోతోంది. భారతదేశంలో రాజ్యాంగమే అత్యున్నతమైంది. దాని ప్రకారమే దేశంలోని ప్రజాస్వామిక వ్యవస్థలు నడుస్తాయి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ శక్తి వల్లే టీ అమ్ముకునే వ్యక్తి కూడా ప్రధానమంత్రి కాగలిగారు. పహల్గాం ఉగ్రదాడితో మనదేశం ప్రతిష్టకు భంగం కలిగింది. అటువంటి కష్టకాలంలో ప్రధాని మోడీ బీహార్‌లో ఎన్నికల ప్రచారం చేయడం దారుణం. మోడీ సర్కారు వల్ల మన దేశానికి ద్రవ్యోల్బణం, నిరుద్యోగమే మిగిలాయి. అలాంటి పాలకులు దేశాన్ని బలహీనపరుస్తారు' అని విమర్శించారు.

'బిజెపి వాళ్లు మా నేతల పేర్లే నిత్యం స్మరిస్తారు'

"కేంద్ర సర్కారు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. వాటిని వాడుకొని కాంగ్రెస్ నేతలను వేధిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎదగడాన్ని బిజెపి లాంటి పార్టీలు ఓర్వలేవు. కాంగ్రెస్ కాస్త బలంగా కనిపించగానే బిజెపి వారు కలవరపడతారు. మా పార్టీ నేతలను బలహీనపర్చేందుకు కుట్రలు పన్నుతారు. బిజెపి వాళ్లు దేవుడి పేరు స్మరిస్తారో లేదో తెలియదు కానీ, మా నేతల పేర్లయితే నిత్యం స్మరిస్తారు. తప్పకుండా మేం కేంద్రంలో అధికారంలోకి వస్తాం" అని ఆయన అన్నారు.

విశాఖ మేయర్‌గా పీలా శ్రీనివాసరావు

(మొదటిపేజీ తరువాయి)

అధిక్యతతో గెలుపొందారు. నగరపాలక సంస్థలో కార్పొరేటర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు కలిపి మొత్తం 63 మంది ఉండగా, వైసిపికి చెందిన ఇద్దరు కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. టిడిపి నుంచి పోటీ చేసిన కోవెలమూడి రవీంద్రకు 34 ఓట్లు రాగా, వైసిపి నుంచి పోటీ చేసిన అచ్చాల వెంకటరెడ్డికి 27 ఓట్లు వచ్చాయి. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, గళ్లా మాధవి, నజీర్ అహ్మద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌తో రవీంద్రకు అనుకూలంగా ఓటు వేశారు. వైసిపి అభ్యర్థి ఆచ్చాల వెంకటరెడ్డికి 25 మంది కార్పొరేటర్లతోపాటు ఎమ్మెల్సీలు చంద్రగిరి ఏసురత్నం, లేళ్ల అప్పిరెడ్డి ఓటు వేయడంతో 27 ఓట్లు వచ్చాయి. ఏడు ఓట్ల ఆధిక్యతతో కోవెలమూడి రవీంద్ర గెలుపొందినట్టు ఎన్నికల అధికారి ఎ.భార్గవ తేజ ప్రకటించారు. కాగా, గుంటూరు కార్పొరేషన్‌లో 56 వార్డులున్నాయి. గతంలో వీటిలో 45 వార్డుల్లో వైసిపి గెలుపొందింది, టిడిపి నుంచి తొమ్మిది మంది, జనసేన నుంచి ఇద్దరు విజయం సాధించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారాక వైసిపి కౌన్సిలర్లలో 14 మంది టిడిపిలో, నలుగురు జనసేనలో చేరిపోయారు. టిడిపికి కూటమి ఎక్స్‌అఫిషియో సభ్యుల బలం కూడా పెరిగింది.

కుప్పం మున్సిపల్ చైర్మన్‌గా సెల్వరాజు

కుప్పం పురపాలక సంఘం అధ్యక్షునిగా 5వ వార్డు టిడిపి అభ్యర్థి సెల్వరాజు ఎన్నికయ్యారు. ఆయనకు 15 ఓట్లు వచ్చాయి. వైసిపి అభ్యర్థి హఫీజ్‌కు తొమ్మిది ఓట్లు మాత్రమే రావడంతో ఆరు ఓట్ల మెజార్టీలో సెల్వరాజు గెలుపొందినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ శ్రీనివాసరాజు ప్రకటించి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ మున్సిపాల్టీల్లో 24 వార్డు ఉన్నాయి. గతంలో 19 వార్డుల్లో వైసిపి గెలుపొందింది. ఆరు వార్డుల్లో టిడిపి విజయం సాదించింది. ఆ తర్వాత తొమ్మిదిమంది వైసిపి కౌన్సిలర్లు టిడిపిలో చేరిపోయారు.

పేదల ఇళ్ల కూల్చివేతపై చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. ఆయన దృష్టిలో వారెవరో చెప్పాలని కోరారు. సిపిఎం ప్రజల తరపున నిలబడుతుందని, వారికి ఎక్కడ అన్యాయం జరిగినా పోరాడుతుందని తెలిపారు. నిజంగా పేదలను తరలించాలనుకుంటే ఇళ్లు నిర్మించి సదుపాయాలు కల్పించి తరలించాలని, రోడ్డుపై పడేయడం ఏం న్యాయమని ప్రశ్నించారు. పైగా మగ పోలీసులు మహిళలను జుట్టుపట్టుకుని ఈడ్చారని, కొంతమంది సొమ్మసిల్లిపోయారని అన్నారు. తరలించిన ప్రాంతంలో 52 ఇళ్లకు స్టే ఉందని, వాటిల్లో మూడు ఇళ్లను కూల్చివేసి కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని అన్నారు. పైగా బాధ్యతాయుత డిప్యూటీ స్పీకర్ స్థానంలో ఉన్న రఘురామ కృష్ణరాజు తానే కూల్చమన్నానని చెప్పడం పూర్తి నియంతృత్వమని అన్నారు. స్పీకర్‌గా ఉన్న అయ్యన్నపాత్రుడు హుందాగా వ్యవహరిస్తుంటే డిప్యూటీ స్పీకర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం ప్రభుత్వానికి కూడా మంచిది కాదని తెలిపారు. వెంటనే ఇళ్ల కూల్చివేత ప్రక్రియను నిలిపివేయకపోతే సిపిఎం ఆధ్వర్యాన పెద్దయెత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. నెలరోజుల్లో పునరుద్ధరించాలని తాము కోరితే 15 రోజుల్లో మిగిలిన ఇళ్లనూ కూల్చివేస్తామని రఘురామ కృష్ణరాజు చెబుతున్నారని, దీనిపై ప్రభుత్వం స్పందించి వైఖరి ఏమిటో చెప్పాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు వేసుకున్నవారికి పట్టాలిస్తామని లోకేష్ చెబుతున్నారని, రఘురామ కృష్ణరాజు మాత్రం కూల్చివేస్తామని హెచ్చరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కూల్చివేతలపై చర్యలు తీసుకోవాలని, అందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఇళ్ల తొలగింపు సందర్భంగా మహిళలను మగ పోలీసులు పక్కకు నెట్టడాన్ని, కాలువ వీడియోలను ప్రదర్శించారు.

డిప్యూటీ స్పీకర్ విజ్ఞతకే వదిలేస్తున్నా..

శ్రీనివాసరావు క్షమాపణ చెబితే తాను క్షమాపణ చెబుతానని రఘురామ కృష్ణరాజు అన్నమాటపై వ్యాఖ్యానిస్తూ రఘురామ కృష్ణరాజు క్షమాపణ చెప్పాలని తాను ఎక్కడా డిమాండ్ చేయలేదని, ఖబడ్దార్ అని కూడా అనలేదని, తాను అనని మాటలను తన నోట్లో పెట్టి క్షమాపణ చెబితే తాను చెబుతాననడం విజ్ఞత అనిపించుకోదన్నారు. పేదల ఇళ్లు కూల్చివేయడం ద్వారా ఈ సమస్యను ప్రారంభించిందే రఘురామ కృష్ణరాజు అని, ఆయన ఏం చేస్తారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఈ సమస్య శ్రీనివాసరావు, రఘురామ కృష్ణరాజు మధ్య వ్యక్తిగత వివాదం కాదని, పేద ప్రజల హక్కులకు సంబంధించిన అంశమని అన్నారు. ఇళ్ల కూల్చివేతపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

మహిళలపై దౌర్జన్యం చేసిన మగ పోలీసులపై చర్యలు తీసుకోవాలి : సుబ్బరావమ్మ

పాలకోడేరులో ఇళ్ల ధ్వంసానికి అడ్డంపడ్డ మహిళలపై మగ పోలీసులు నిర్దాక్షిణ్యంగా దాడి చేయడంపై చర్య తీసుకోవాలని సుబ్బరావమ్మ కోరారు. రఘురామ కృష్ణరాజు ఆయన పేరులో రాజు ఉండటంతో రాజుననుకుని, రాజరికాలు ఉన్నాయనుకుని విర్రవీగుతున్నారని, మాటలు అదుపులో ఉంచుకోవాలని ఆమె హెచ్చరించారు. ఆయన మాటల్లో ఏమాత్రమూ మర్యాద లేదని, డిప్యూటీ స్పీకర్ పదవికి ఆయన అర్హుడు కాదని అన్నారు.


అజిత్‌కు పద్మ భూషణ్ ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి

బాలయ్య, అజిత్, శేఖర్ కపూర్ సహా 71మందికి పద్మ పురస్కారాల ప్రదానం

న్యూఢిల్లీ : ప్రముఖ తెలుగు సినీ నటుడు, హిందూపురం ఎంఎల్‌ఎ నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన పద్మ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుండి బాలకృష్ణ ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ప్రముఖ తమిళ సినీ నటుడు అజిత్ కుమార్ కూడా పద్మ భూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 25న మొత్తంగా 139మందికి పద్మ అవార్డులను ప్రకటించగా, వారిలో 71మందికి సోమవారం అవార్డులను అందజేశారు. ఈ అవార్డుల ప్రదాన కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రభృతులు హాజరయ్యారు. త్వరలో జరగబోయే మరో కార్యక్రమంలో మిగిలిన వారికి అందజేయనున్నారు. సోమవారం పురస్కారాలు స్వీకరించిన వారిలో ప్రముఖ హిందీ చిత్ర దర్శకుడు, నటుడు శేఖర్ కపూర్, ఆసియాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, ఎఐజి హాస్పిటల్స్ చైర్మన్ డి.నాగేశ్వర్‌రెడ్డి, వయొలిన్ విద్వాంసులు లక్ష్మినారాయణ సుబ్రమణ్యం ప్రభృతులు వున్నారు. వీరిలో నలుగురు పద్మ విభూషణ్ అందుకున్నారు. వారిలో సుజుకి మోటార్ మాజీ చీఫ్ ఒసాము సుజుకి (మరణానంతరం), సుబ్రమణ్యం, నాగేశ్వర్ రెడ్డి, మలయాళం రచయిత, చలన చిత్ర దర్శకులు ఎం.టి.వాసుదేవన్ నాయర్(మరణానంతరం) వున్నారు.

మొత్తంగా పదిమందికి పద్మ భూషణ్ అవార్డులు అందజేశారు. వారిలో నటులు నందమూరి బాలకృష్ణ, శేఖర్ కపూర్, ప్రముఖ తమిళ నటుడు ఎస్.అజిత్ కుమార్, గాయకుడు పంకజ్ ఉదాస్ (మరణానంతరం), బీహార్ మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ మోడీ (మరణానంతరం), మాజీ హాకీ ఆటగాడు పి.ఆర్.శ్రీజేష్, జైడస్ లైఫ్‌సైన్సెస్ ఛైర్‌పర్సన్ పంకజ్ పటేల్, ఫాదర్ ఆఫ్ ది పెంటియంగా అందరికీ చిరపరిచితులైన ఇండియన్ అమెరికన్ ఇంజనీర్ వినోద్ ధామ్ ఉన్నారు.

పాక్ యూట్యూబ్ ఛానెళ్లపై బ్యాన్

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ మరో నిర్ణయం తీసుకున్నది. పాకిస్తాన్‌కు చెందిన 16 యూట్యూబ్ ఛానళ్లను నిషేధించింది. ఉగ్రదాడి తర్వాత రెచ్చగొట్టే, సున్నితమైన కంటెంట్‌ను వ్యాప్తి చేసినందుకు, భారత్, సైన్యంపై తప్పుడు కథనాలు ప్రచారం చేయటంతో భారత్‌లో మొత్తం 63 మిలియన్ల మంది సబ్‌స్క్రైబర్లు కలిగి ఉన్న ఈ యూట్యూబ్ ఛానెళ్లను బ్యాన్ చేసినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫారసుల మేరకు ఈ యూట్యూబ్ ఛానెళ్ల నిషేధం జరిగింది.

భారత్ నిర్ణయంతో పాక్‌కు చెందిన సదరు యూట్యూబ్ ఛానెళ్లు కనిపించటం లేదు. డాన్, సమా టివి, ఎఆర్‌వై, జియో, బోల్, రఫ్తార్, సునో న్యూస్ వంటి వార్త ఛానెళ్లు కూడా ఇందులో ఉన్నాయి. జర్నలిస్టులు ఇర్షాద్ భట్టి, అస్మా షిరాజీ, ఉమర్ చీమా, మునీబ్ ఫరూక్‌ల యూట్యూబ్ ఛానెళ్లు కూడా నిషేధానికి గురయ్యాయి. పాకిస్తాన్‌కు చెందిన మాజీ క్రికెటరల్ షోయబ్ అక్తర్‌కు చెందిన అకౌంట్ కూడా కనిపించలేదు. ది పాకిస్తన్ రిఫరెన్స్, సమా స్పోర్ట్స్, ఉబైర్ క్రికెట్, రజి నామా వంటి యూట్యూబ్ ఖాతాలు కూడా నిషేధిత జాబితాలో ఉన్నాయి. జాతీయ భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలతో ఈ కంటెంట్‌ను తొలగించినట్టు ఆయా ఛానెళ్లల్లో సందేశం కనిపిస్తున్నది.

Paper Publication
[Substituted Service]

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of finance, Government of india)
Ground & 1st Floor, 31-31-21, Narayan Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM - 16
(See rule 48 of the Second Schedule to the Income-tax Act, 1961)
ORDER OF ATTACHMENT OF IMMOVABLE PROPERTY
in
RP No. 235/2019 in OA No. 486/2017
Canara Bank, Chandramouli Nagar Branch, Guntur District
Versus
M/s Sree Lakshmi Narasimha Industries & others

(CD-1) M/s Sree Lakshmi Narasimha Industries, Rep. by its Partner, Smt. Alaparthy Jyothi, D.No. 6-2-72, Surya Soudha Nilayam, 2/2 Arundelpet, Guntur District 522002.
OR
D No. 8-283, Behind Chanikya Public School, Tenali to Guntur Main Road, Vadlamudi, Chebrolu Mandal, Guntur District.
(CD-2) Smt. Alaparthy Jyothi, W/o Sri. Siva Rama Swamy, D.No. 2-78/1, Near Venugopalaswamy Temple, Angalakuduru, Tenali Mandal, Guntur District-522 211.
(CD-3) Sri. Poluri Madhusudhana Rao, S/o Sri Muneswara Rao, D.No. 4-22-27-9/1, Sowbhagya Nagar, Chaitanyapuri Colony, Koretipadu, Guntur District- 522007
(CD-4) Sri. Alaparthy Siva Prasad, S/o Sri. Basava Punnaiah, Flat No. 503, D No. 6-1-960, Sri Sai Residency, Opp-Ganesh Temple, Khairatabad, Hyderabad, Telangana.
(CD-5) Sri. Alaparthy Siva Rama Swamy, S/o Sri. Basava Punnaiah, D.No. 2-78/1, Near Venugopala swamy Temple, Angalakuduru, Guntur District-522211.

Whereas you the above said Certificate Debtors have failed to pay the sum of **Rs. 4,38,52,587/- (Rupees four crore thirty eight lakhs fifty two thousand five hundred and eighty seven only)** minus Rs. 1,18,76,000/- (paid by the way of sale of the Schedule Properties 'A', 'C' & 'D' under SARFAESI Act on three Sale Certificates viz. (i) dated 14.09.2018 (ii) dated 26.09.2018, (iii) dated 24.09.2016 respectively) along with interest @ 12.25% p.a compounded with monthly rests from 20.06.2017 and also other costs payable by you in respect of Recovery Certificate dated 31.12.2019 in **OA No. 486/2017** issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam and sent to the undersigned, specifying the amount to be recovered from you.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE OF THE PROPERTY
ITEN NO. 1 (Property belongs to CDR-2 i.e. Smt. Alaparthy Jyothi, covered by Sale Deed bearing Document No. 2908/2015 dated 24.04.2015 registered at SRO-Koritepadu)
Vacant Site of an extent of 620 Sq.yrds covered by R.S No. 305, situated in Lam Village & Grama Panchayati, Tadikonda Mandal, Tadikonda Sub-District, SRO-Koretipadu, Guntur District and is bounded by: **East:** Sarkar Donka, **West:** Property belongs to Laladi Akkayya, **North:** Property purchased from Kavuri Basava Nagendra Prasad, **South**: Property belong to Alaparthy Siva Rama Swamy.

(Given under my hand and seal of this tribunal at Visakhapatnam on the day 08th April 2025)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గుడివాడ బ్రాంచి (55340)
10-137, గ్రౌండ్ ఫ్లోర్, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
Schedule-6 (Rule 8(1)) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రెండవ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గుడివాడ బ్రాంచి (55340)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూల్ 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు: 1. మెస్సర్స్ శ్రీ లక్ష్మీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్,** ప్రొ. శ్రీ. పువ్వుల కళ్యాణ్ చక్రవర్తి, డి.నెం. 16/19, బిస్మిల్లా బిర్యానీ పాయింట్ పక్కన, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. **2. శ్రీ పువ్వుల కళ్యాణ్ చక్రవర్తి,** తండ్రి: పువ్వుల సాయి బాబు, ఫ్లాట్ నెం. ఏ-204, శ్రీనిధి ఎంపైర్, అమ్మ అపార్ట్‌మెంట్స్, భూషణగుల్లా, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. **3. శ్రీమతి గండు రాధా దేవి,** భర్త: పువ్వుల కళ్యాణ్ చక్రవర్తి, ఫ్లాట్ నెం. ఏ-204, శ్రీనిధి ఎంపైర్, అమ్మ అపార్ట్‌మెంట్స్, భూషణగుల్లా, గుడివాడ, కృష్ణాజిల్లా, ఏపి-521301. గారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.17,30,608.01** (అక్షరాలా పదిహేడు లక్షల ముప్పై వేల ఆరు వందల ఎనిమిది రూపాయల ఒక్క పైస మాత్రమే) + వడ్డీ, ఇతర ఖర్చులు, నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 06-01-2025న** డిమాండ్ నోటీసు జారీ చేయబడింది.

ఋణగ్రహీతలు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూల్ 9 ప్రకారము **తేది.24-04-2025న** దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **గుడివాడ బ్రాంచి (55340)** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.17,30,608.01** (అక్షరాలా పదిహేడు లక్షల ముప్పై వేల ఆరు వందల ఎనిమిది రూపాయల ఒక్క పైస మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జికి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. (నోటీసు తర్వాత తిరిగి పొందిన మొత్తాన్ని తీసివేయాలి).

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్(8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు
ఏపి, కృష్ణాజిల్లా, గుడివాడ మున్సిపాలిటీ, బేతవోలు, ఏ.ఎన్.ఆర్ కాలేజ్ రోడ్డు, 20వ వార్డు, ఆర్.ఎస్.నెం.110/4, ప్లాట్ నెం.9, సమీప డి.నెం.20/385లో విస్తీర్ణం 170 చ.గ.ల ఖాళీ స్థలం శ్రీ పువ్వుల కళ్యాణ్ చక్రవర్తి మరియు శ్రీమతి గండు రాధాదేవి గార్లకి చెందినది. హద్దులు: **తూర్పు:** రోడ్డు-34'-0", **దక్షిణం:** పెద్దిబోయిన రమాదేవి గారి స్థలం-45'-0", **పడమర:** సొంటి నాంచారయ్య గారి స్థలం-45'-0", **ఉత్తరం:** జలసూత్రం విజయ కుమారి గారి స్థలం-45'-0".

తేది: 24-04-2025 — అధీకృత అధికారి
ప్రదేశము: గుడివాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

లక్ష్యంగాఉన్న ప్రాంతాలలో ఉన్నత తరగతుల విద్యార్థుల కోసం నివాస విద్య పథకం (SHRESHTA (NETS))-2025 కోసం జాతీయ ప్రవేశ పరీక్ష కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు.

లక్ష్యంగాఉన్న ప్రాంతాలలో ఉన్నత తరగతుల విద్యార్థుల కోసం నివాస విద్య పథకం (SHRESHTA (NETS))-2025 కోసం జాతీయ ప్రవేశ పరీక్షను నిర్వహించే బాధ్యతను సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ అప్పగించింది.

లక్ష్యంగా ఉన్న ప్రాంతాలలో ఉన్నత తరగతుల విద్యార్థుల కోసం నివాస విద్య పథకం (SHRESHTA) CBSE అనుబంధ ప్రఖ్యాత రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెరిటోరియస్ షెడ్యూల్డ్ కులాల (ఎస్సీల) విద్యార్థులకు మాత్రమే అధికనాణ్యత గల విద్యను అందిస్తుంది. 9వ మరియు 11వ తరగతులలో దాదాపు 3,000 సీట్లు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు సమకూరుస్తుంది. షెడ్యూల్ కుల విద్యార్థుల కోసం 9వ మరియు 11వ తరగతుల ప్రవేశానికి జాతీయ పరీక్షా సంస్థ(NTA) ఈ శ్రేష్ఠ(NETS) జాతీయ ప్రవేశ పరీక్షను ఆఫ్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తుంది.

పరీక్షా కార్యకలాపాల షెడ్యూల్ ఈ క్రింది విధంగా ఉంది:

ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పణ	15 ఏప్రిల్ 2025 నుండి 05 మే 2025 వరకు (సా.05:00 గంటల వరకు)
వివరాలలో దిద్దుబాటు	6 మే, 2025 నుండి 07 మే, 2025 వరకు
పరీక్షా విధానం	మల్టిపుల్ చాయిస్ ప్రశ్న (ఎంసిక్యూ)
పరీక్ష వ్యవధి	03 గంటలు (180 నిమిషాలు)
పరీక్ష విధానం	ఓఎంఆర్ లో పెన్ & పేపర్
ప్రశ్నపత్రం మాధ్యమం	ద్విభాషా (హిందీ మరియు ఇంగ్లీష్)
పరీక్ష తేదీ	01 జూన్, 2025 (ఆదివారం)
పరీక్ష రుసుము	లేదు
పరీక్ష తేదీ	మ.02.00 నుండి సా.05.00గం.లు (3గంటలు)
ఎన్‌టిఏ వెబ్‌సైట్ నుండి అడ్మిట్ కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవడం	25 మే, 2025
వెబ్‌సైట్(లు)	https://exams.nta.ac.in/SHRESHTA/
ఫలితాల ప్రకటన	పరీక్ష తర్వాత 04 నుండి 06 వారాలలోపు

అభ్యర్థులు దరఖాస్తు ఫారమ్‌ను జాగ్రత్తగా పూరించాలని అభ్యర్థించారు. అర్హత, పరీక్షా పథకం, పరీక్షా కేంద్రాలు, పరీక్షా సమయాలు, దరఖాస్తు చేసుకునే విధానం మొదలైన వాటి గురించిన సమాచారం ఎన్‌టిఏ వెబ్‌సైట్: https://exams.nta.ac.in/SHRESHTA/ లో హోస్ట్ చేయబడిన సమాచార బులెటిన్‌లో ఉంది:

పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు సమాచార బులెటిన్‌ను పరిశీలించి https://exams.nta.ac.in/SHRESHTA/లో **15.04.2025 నుండి 05.05.2025** మధ్య కాలంలో మాత్రమే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు, **అభ్యర్థులు మరియు వారి తల్లిదండ్రులు తాజా అప్‌డేట్స్ కోసం ఎన్‌టిఏ వెబ్‌సైట్‌ను సందర్శించడం కొనసాగించాలని సూచించారు.**

ఏవైనా ప్రశ్నలు లేదా వివరణల కోసం, అభ్యర్థులు ఎన్‌టిఏ హెల్ప్ డెస్క్‌కు 011 40759000 (కాల్) వద్ద కాల్ చేయవచ్చు లేదా ఎన్‌టిఏకి shreshta@nta.ac.in (ఈమెయిల్) వద్ద వ్రాయవచ్చు.

CBC 38101/11/0003/2526

మీ కోసం

వాత సమస్యలతో బాధపడేవారు దాల్చిన చెక్కను ఎండబెట్టి పొడి చేసుకుని వేడి పాలల్లో ఒక చెంచా వేసుకుని రోజూ తాగాలి.

జీవన సారథం

విమర్శిస్తున్నారని, విఫలమవుతామని ప్రయత్నాలు ఆపేసి ఉంటే ఇన్ని అద్భుతాలు సాధించేవాళ్లం కాదు.

పిల్లలకు విరామం

సెలవలిచ్చారోయ్
ఆట పాటలు సాగేనోయ్
అందరు కలిసి సాగారోయ్
నవ్వుల పువ్వులు పూచేనోయ్

పుస్తకాలు మూశారోయ్
మస్తకాలు తెరిచారోయ్
కొత్త కొత్త విషయాలేవో
కళ్ళముందు నిలిచేనోయ్

చెట్టూపుట్టా మనవేనోయ్
వాగు వంకా మనవేనోయ్
అందాలన్నీ సిరులేనోయ్
ఆనందాలే అందాలోయ్

అయ్యవార్ల అదలింపులు
అమ్మానాన్న హూంకరింపులు
హెూం వర్క్‌ల అగచాట్లు
పరీక్షలతో సిగపట్లు

ఇక లేవోయ్ ఇవి సెలవలోయ్

చదువుకు విరామం ఉండాలోయ్
భయాందోళన పోవాలోయ్
ముందుకు నడవాలోయ్

- మంకు శ్రీను,
కొప్పర్రు,
93471 00598.

తమాషా చూడండి

4+2 = ☐ S
5+7 = ☐ E
11-6 = ☐ A
9-7 = ☐ T
1+3 = ☐ R
6+9 = ☐ W
7 - 4 = ☐ Y
6 + 3 = ☐ B



6	2	4	5	15	9	12	4	4	3

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన అంకెలను కలిపి పక్కనే ఉన్న గడిలో రాయండి. చివర ఇచ్చిన అంకెల ప్రకారం పైన ఉన్న అక్షరాలను సరైన క్రమంలో రాసి తమాషా చూడండి..

నేను గీసిన బొమ్మ





కుటాల శ్యామ్ కుమార్,
1వ తరగతి,
కేంద్రీయ విద్యాలయ, ఎన్‌టిపిసి బిఎస్‌ఎఫ్,
చాకూర్, మహారాష్ట్ర

గమనిక

వేసవి సెలవుల్లో పిల్లలకు తోడుగా మే 1 నుంచి 'చిన్నారి' పేజీ 'వేసవి విడిది'గా ముస్తాబవుతుంది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థుల రచనలను ఆహ్వానిస్తున్నాం. కథలు, కవితలు, బొమ్మలు, సెలవుల్లో మీ అనుభవాలు, ప్రయాణ విశేషాలు, ఇతరత్రా కబుర్లూ చిన్నారి మెయిల్‌కి/ వాట్సాప్ నెం : 83329 25496కి పంపండి.

– ఎడిటర్

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

పిల్లలను స్వేచ్ఛగా ఎదగనిద్దాం...

ఏడాది పొడవునా ఉరుకులు..పరుగులతో పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఈ వేసవి ఓ ఆట విడుపు. ఇన్నిరోజులూ టైంటేబుల్ ప్రకారం తమ కాలకృత్యాలు తీర్చుకుని, అల్పాహారం పూర్తిచేసుకుని రయ్‌మంటూ పాఠశాలలకు పరుగెత్తేవారు. ఇప్పుడు హమ్మయ్యా...అంటూ ఊపిరి పీల్చుకుంటున్నారు. వేసవి రెండు నెలలు వీరికి సెలవులు. తల్లిదండ్రులు ఏమాత్రం గాబరా పడకుండా కొన్ని చిట్కాలు పాటించటం ద్వారా తమ పిల్లలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి ఆనందం, సంతోషాన్ని ఇస్తూనే వారికి నచ్చిన, మెచ్చిన ఆసక్తులపై శిక్షణలు ఇప్పించొచ్చు. ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వంతోపాటుగా క్రీడాపాధికార సంస్థలు, ప్రయివేటు సంస్థలు ఉచిత క్రీడా శిభిరాలు కొనసాగిస్తున్నాయి. చెస్ కోచింగ్‌లు ఆహ్వానిస్తున్నాయి. ఖోఖో, బ్యాడ్మింటెన్, క్రికెట్, వాలీబాల్, రన్నింగ్, ఈత తదితర పోటీల్లో శిక్షణా శిబిరాలు నడుస్తున్నాయి. ఇవి ఇండోర్, అవుట్‌డోర్‌లోనూ కొనసాగుతున్నాయి. తమ పిల్లల ఆసక్తిని బట్టి తల్లిదండ్రులు ఆయా శిక్షణా శిబిరాల్లో చేర్పించొచ్చు. లేనిపక్షంలో ఎప్పుడూ ఫోన్లు, వీడియోగేమ్స్, సోషల్‌మీడియా, టీవీలకు అతక్కుపోతుంటారు. ఈ గోలలో పడి కొందరు పిల్లలు తిండి కూడా సరిగ్గా తినరు. ఫోన్ ఇచ్చేయమంటే కోప్పడుతుంటారు. అలుగుతుంటారు. అందుకే వారిని బుజ్జగిస్తూ మంచిగా మాట్లాడుతూ వారి వేసవి సెలవులు వృథా కాకుండా కొత్త నైపుణ్యాలు నేర్పించటం ఎంతో ఉత్తమం. ఏమైనా భయపెట్టి ఏదో ఒకటి చదివిద్దామంటే మొండి కేస్తుంటారు జాగ్రత్త. ఇలాంటి సమయంలో కొన్ని చిన్నపాటి చిట్కాలు పాటిస్తే వారు కూడా మనదారిలోకి వచ్చి చెప్పింది చెప్పినట్లుగా చేస్తారు. ఏదైనా ఇబ్బందులుంటే భయంలేకుండా చెప్పేస్తారు. ఆ తర్వాత ఏదైనా చదివించాలనుకుంటే దానిని కూడా ఫాలోఅవుతుంటారు.

ఒత్తిడి చేయొద్దు : సెలవు రోజుల్లో కూడా ఏదో ఒక నైపుణ్యం నేర్చుకుంటే బాగుంటుంది నానా, కన్నా, బుజ్జి అంటూ పిల్లలను దగ్గరకు తీసుకుని చెప్పాలి. టైపింగ్, కంప్యూటర్, గేమ్స్ వంటివి నేర్చుకుంటే ఒనగూరే ప్రయోజనాలు తెలియజేయాలి. ఉదయం, సాయంత్రం ఆటల్లో ప్రోత్సహించి మిగతా సమయంలో ఇలాంటికి సూచిస్తే వారు చక్కగా వాటిని నేర్చుకోవటానికి ప్రాధాన్యత ఇస్తారు.

అనారోగ్యపోటీ వద్దు : బంధువుల్లోనూ, చుట్టు పక్కల పిల్లల గురించిన ప్రస్తావనలు చెప్పి మీ పిల్లలను లోకువ చేయొద్దు. నీలో ఆ సామర్థ్యం ఉంది. ఏదైనా నేర్చుకోగలవు. ఏదైనా చేయగలరు. చక్కగా రాయగలవు. పాడగలవు. చదవగలవు. ఆటల్లో కూడా సత్తా చూపగలవు అంటూ ప్రోత్సహించాలి. ప్రారంభంలో ఎవ్వరూ నిపుణులు కాలేరు. కానీ ప్రాక్టీస్ చేసేకొద్దీ రాణిస్తారు. ఆ తర్వాత ఆత్మవిశ్వాసాన్ని ప్రోదిచేసుకుని సత్తాచాటుతారు.

అలవాట్లు-ప్రోత్సాహాలు : సెలవులే కదా అని కొంతమంది పిల్లలు ఉదయం పూట పాఠశాలలకు వెళ్లే సమయానికి లేవరు. అలాంటి సమయంలో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తే ఇబ్బందిపడుతుంటారు. అందుకే వారితోనే ఓ టైంటేబుల్ వేయించి అది పాటించేలా ప్రోత్సహించాలి. అయినా చెప్పిన సమయానికి లేవకపోతే సాయంత్రం సరదాగానే మాట్లాడుతున్న క్రమంలో ఈరోజు కూడా మీ షెడ్యూల్ మిస్సయ్యింది తెలుసా అంటూ మెల్లగా అడగాలి. అవునా అని ఆ తర్వాత కాస్త బెటర్‌మెంట్ అవుతుంది. కాస్త త్వరగా లేస్తే ఇష్టమైన అల్పాహారం ఇస్తాం. అవసరమైతే నీకిష్టమైన చోటుకు బయటకు తీసుకెళ్తామంటూ చిన్నపాటి ప్రోత్సాహాలు కూడా మంచిదే.

విహార యాత్రలు : ఎంత బిజీలో ఉన్నా తమ పిల్లల కోసం కొద్ది సమయం కేటాయించాల్సిందే. వారి కోరిన ప్రదేశాలకు దగ్గర, దూరమైన వాటికి మన బడ్జెట్‌కు లోబడి తీసుకెళ్తే ప్రయత్నం చేస్తే సంతోషపడతారు. అక్కడికి వెళ్లిన తర్వాత అక్కడి చరిత్ర, సంస్కృతి, వారసత్వ సంపద, భౌగోళిక అంశాలు వంటి వాటి గురించి తెలియజేయటం, పిల్లాడితో కొంత రాయించటం వంటివి చేస్తే జీవితాంతం గుర్తుండిపోతాయి.

ఆత్మవిశ్వాసం : పిల్లలపై తల్లిదండ్రులు ఎక్కువ అంచనాలు పెట్టుకోవటం సహజమే. చదువులో ఫస్ట్ రావాలనీ, ఆటల్లో రాణించాలనీ... అందరి ముందు పేరు సంపాదించుకోవాలని ఇలా అంచనాలు పెడుతూ ఉంటారు. తల్లిదండ్రులు చేసే ఈ తప్పు పిల్లల భవిష్యత్తును, ఆత్మవిశ్వాసాన్ని పాడుచేస్తుంది. ఇది పిల్లలపై అనారోగ్యకరమైన ఒత్తిడిని సృష్టిస్తుంది. ఆందోళన, ఆత్మవిశ్వాసం లేకపోవటం, వైఫల్యం వంటి భయాలు వారి మొదలవుతాయి. దీంతో చదువు మీద సరిగ్గా ధ్యాస పెట్టలేరు. పిల్లల వయస్సు, సామర్థ్యం బట్టి పిల్లలపై తల్లిదండ్రులు అంచనాలు ఉంచుకుంటే మంచిది.

టైమ్‌టేబుల్ : పిల్లల చదువు, వ్యక్తిత్వం, ఇతరులతో వ్యవహరించే తీరు వంటి అంశాలపై తల్లిదండ్రులు కేంద్రీకరించాలి. ఏడాది పొడవునా ఓ టైమ్‌టేబుల్ సెట్ చేసినట్లుగానే ఈ సమ్మర్‌లో కూడా ఓ మినీ టైమ్‌టేబుల్ అమలుపర్చండి. ఆటల నుంచి వచ్చిన తర్వాత వాళ్లు ఏమి చేయాలి. చదువుపై ఎప్పుడు ధ్యాస పెట్టాలి. రోజువారీగా ఆటలకు ఎప్పుడు సమయం కేటాయించాలో ఓ ప్లాన్ సిద్ధం చేయండి.

ఇటీ పాటించండి

- స్నేహం, చదువు విషయాల్లో కాస్త స్వేచ్ఛనివ్వాలి
- బెదిరించటం, భయపెట్టడం చేయొద్దు
- చిన్న విషయాలకు రియాక్ట్ కావొద్దు
- ఇతరులతో పోల్చిచూడటం మానేయాలి.
- అడిగినప్పుడల్లా ఫోన్లు ఇచ్చేయకండి..దానికో సమయం కేటాయించండి
- సృజనాత్మకతను ప్రోత్సహించండి

ఈ విషయాలు పిల్లలకు చెప్పాలి.

ఇంట్లో ప్రశాంత వాతావరణం : ఎన్ని ఒత్తిళ్లు, సవాళ్లు ఉన్నా ఇంట్లో ప్రశాంతవాతావరణాన్ని తల్లిదండ్రులే కల్పించాలి. పిల్లలు బయట నుంచి ఇంట్లోకి రాగానే తల్లిదండ్రులు గొడవ పడటం, టీవీ పెట్టడం వంటి చేయకూడదు. వారి ఇష్టా ఇష్టాలను కూడా తెలుసుకుని మెలగడం ఉత్తమం. ఇంట్లో వారు చదువుకోవటానికి, రాసుకోవటానికి కొంత వెసులుబాటు ఉండే పరిస్థితులు ఉంటే మంచిది. తద్వారా వారు కూడా తమ తల్లిదండ్రుల పరిస్థితులను అర్థంచేసుకుని చదువుకోవటమే, ఇతరత్రా ఏమైనా నేర్చుకునే అంశాలను ప్రాక్టీస్ చేస్తుంటారు.

సానుకూల దృక్పథం : చదువులోనూ, ఆటల్లోనూ, ఇతరత్రా నైపుణ్య అంశాల్లో ప్రతిభ కనబర్చినప్పుడు తల్లిదండ్రులు పిల్లలకు చిన్నపాటి బహుమతులు ఇస్తుంటే వారు మరింతగా నేర్చుకోవటానికి, విజ్ఞానం పెంచుకోవటానికి ప్రాధాన్యత ఇస్తుంటారు. పుస్తకాలు, పెన్నులు లేదా వారికి ఇష్టమైన బొమ్మలు, లేదా సినిమాకు తీసుకెళ్లటం, బయటకు తీసుకెళ్లటం వంటివి చేస్తుంటే మరింత ఉత్సాహంగా ఉంటారు. పుట్టినరోజు, లేదంటే ఏదైనా పండుగకు ఓ పుస్తకాన్ని కొని ఇవ్వటం మేలు. పుస్తకపఠనం వల్ల పిల్లల్లో సానుకూలత పెరుగుతుంది. తల్లిదండ్రులు కూడా పుస్తకాలు చదవటం ప్రారంభిస్తుంటే వారు కూడా అనుకరిస్తుంటారు.

– కె.నరేంద్రకుమార్,
ఎంఎ, ఎంఇడి, లెక్చరర్,
(ఎస్ఆర్ఎస్‌వి బిఈడీ కళాశాల),
కొత్తపేట, విజయవాడ.
సెల్ : 90149 07697

ఉచిత సీట్ల భర్తీ షెడ్యూల్‌లో మార్పు

- మే 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు కేటాయించే ఉచిత సీట్ల భర్తీ షెడ్యూల్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి. 2025-26 విద్యాసంవత్సరం సీట్ల భర్తీ ప్రక్రియ ఏప్రిల్ 28 నుంచి జరగాల్సిన దరఖాస్తుల స్వీకరణను మే 2 నుంచి 19 వరకు మార్పు చేసినట్లు సమగ్రశిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల డేటా ప్రకారం మే 20 నుంచి 24 వరకు విద్యార్థుల ప్రవేశానికి అర్హతలు నిర్ణయిస్తారని వెల్లడించారు. లాటరీ విధానంలో మొదటి విడత ఫలితాలను మే 29న విడుదల చేస్తారని పేర్కొన్నారు. సీట్లు సాధించిన విద్యార్థుల ప్రవేశాలను జూన్ 8న ఖరారు చేస్తారని తెలిపారు. రెండో విడత ఫలితాలను జూన్ 11న విడుదల చేసి సీట్లు పొందిన విద్యార్థుల ప్రవేశాల నిర్ధారణ జూన్ 18న ఖరారు చేస్తారని వివరించారు. పూర్తి వివరాల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 18004258599ను సంప్రదించాలని సూచించారు.

బాలకృష్ణకు పద్మభూషణ్ ప్రదానం

టాలీవుడ్ అగ్రనటుడు నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డును అందుకున్నారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం నాడు పద్మ పురస్కారాల ప్రదానం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా పద్మభూషణ్‌ను బాలకృష్ణ అందుకున్నారు. బాలకృష్ణ వెంట ఆయన అల్లుడు, రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. కేంద్రప్రభుత్వం జనవరి 25న పద్మ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించింది. సినీ పరిశ్రమలో గత ఐదు దశాబ్దాలుగా నటనలో అందిస్తున్న సేవలను గుర్తించిన కేంద్రప్రభుత్వం బాలకృష్ణను పద్మభూషణ్‌కు ఎంపిక చేసింది. 'తాతమ్మ కల' (1974) సినిమాతో ఆయన వెండితెరకు పరిచయ మయ్యారు. 14 ఏళ్ల వయస్సులో తండ్రి రామారావుతో కలిసి ఆయన నటించారు. 'సాహసమే జీవితం' సినిమాతో హీరోగా మారారు. 100కు పైగా సినిమాలు చేశారు. ఇటీవల అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలు బ్లాక్‌బస్టర్ హిట్ మూవీస్‌గా నిలిచాయిచ ప్రస్తుతం 'అఖండ 2' సినిమా చేస్తున్నారు. ఆయన హిందూపురం నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి చైర్మన్‌గా సేవలు అందిస్తున్నారు.

వరెవ్వా.. వైభవ్
14ఏళ్లకే సెంచరీ

- ఐపిఎల్‌లో సెంచరీ బాదిన పిన్న వయస్కునిగా రికార్డు
- గుజరాత్‌పై రాజస్తాన్ ఘన విజయం

బైభవ్ సూర్యవంశీ (101పరుగులు)

జైపూర్: ఐపిఎల్ సీజన్-18లో పలు రికార్డు నమోదవుతున్నాయి. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈ సీజన్ ఐపిఎల్‌లో చరిత్ర సృష్టించాడు. ఐపిఎల్ చరిత్రలోనే సెంచరీ కొట్టి అతని పిన్న వయస్కునిగా రికార్డు పుటల్లోకెక్కాడు. 14ఏళ్ల 32రోజుల వయసులో ఐపిఎల్‌లో సెంచరీ కొట్టి తొలి బ్యాటర్‌గా రికార్డు నమోదు చేశాడు. అలాగే రెండో వేగవంతమైన శతకం కూడా బాదాడు. బౌలర్ మారినా బంతి గమ్యం స్టాండ్స్‌లోకే అన్నట్టు చెలరేగిన వైభవ్.. 35 బంతుల్లోనే వంద పరుగులు కొట్టిన బ్యాటర్‌గా మరో రికార్డును నమోదు చేశాడు. సూర్యవంశీ సెంచరీ పూర్తి కాగానే ఆ ఫ్రాంచైజీ కోచ్ రాహుల్ ద్రావిడ్ చక్రాల కుర్చీలోంచి లేచి సంబరాలు చేసుకున్నాడు. ఈ క్రమంలో యూసుఫ్ పఠాన్(37బంతులు), డేవిడ్ మిల్లర్(38బంతులు), ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డులను బ్రేక్ చేశాడు. కానీ క్రిస్ గేల్(30బంతుల్లో) సెంచరీని మాత్రం బ్రేక్ చేయలేకపోయాడు.

గుజరాత్ నిర్దేశించిన 210 పరుగుల భారీ ఛేదనకు దిగిన రాజస్తాన్ జట్టు కేవలం 15.5ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. రాజస్తాన్ ఓపెనర్ వైభవ్.. 17 బంతుల్లోనే అర్ధ శతకం బాదేశాడు. ఈ లీగ్‌లో తొలి ఫిఫ్టీతో అలరించిన అతడు.. ఆ తర్వాతి 18 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. తన మొదటి ఐపిఎల్ ఫిఫ్టీనే శతకంగా మలిచాడు వైభవ్. అతడి విధ్వంసక సెంచరీలో 7 ఫోర్లు, 11 సిక్సర్లు ఉన్నాయి. జైస్వాల్(70నాటౌట్), రియాన్ పరాగ్(32నాటౌట్) మ్యాచ్‌ను ముగించారు.

అంతకుముందు గుజరాత్ టైటాన్స్ 20ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 209పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. కెప్టెన్ శుభ్ మన్ గిల్ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడగా, జోస్ బట్లర్ మెరుపులు మెరిపించాడు. గిల్ 50 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్సులతో 84 పరుగులు చేయగా... బట్లర్ 26 బంతుల్లోనే 3 ఫోర్లు, 4 సిక్సులతో 50 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అంతకుముందు, ఓపెనర్ సాయి సుదర్శన్ 39 పరుగులు చేశాడు. సాయి సుదర్శన్, గిల్ ఓపెనింగ్ జోడీ తొలి వికెట్ కు 93 పరుగులు జోడించడం విశేషం. రాజస్థాన్ బౌలర్లలో మహీశ్ తీక్షణ, జోఫ్రా ఆర్చర్, సందీప్ శర్మ వికెట్ తీశారు.

2028 నుంచి 94 మ్యాచ్‌లు?

2028 ఐపిఎల్ నుంచి మరో 20మ్యాచ్‌లు పెంచాలని యోచిస్తున్నట్లు ఐపిఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ వెల్లడించారు. కొత్త ఫ్రాంఛైజీలను ప్రవేశపెట్టే ఆలోచన ఇప్పట్లో లేదన్నాడు. ప్రస్తుతం ఉన్న ఐపిఎల్ మీడియా హక్కుల కాలపరిమితి 2027 వరకు ఉంది. తదుపరి (2028) ఐపిఎల్ మీడియా హక్కుల సైకిల్ ప్రారంభంకానుంది. అప్పటి నుంచి 94 మ్యాచ్‌లు నిర్వహించేందుకు అవకాశాలు ఉన్నాయని ధుమాల్ తెలిపారు. 'దీని గురించి ఐసిసిలో చర్చిస్తున్నాం. టోర్నీని విస్తరించాలంటే మ్యాచ్‌లను 74 నుంచి 84 లేదా 94కి పెంచాలి. ప్రతి జట్టు మిగతా అన్ని జట్లతో రెండేసి మ్యాచ్‌లు (సొంత మైదానంలో ఒకటి, ప్రత్యర్థి మైదానంలో ఒకటి) 94 మ్యాచ్‌లు నిర్వహించాల్సి ఉంటుంది' అని అరుణ్ ధుమాల్ వివరించారు.

ప్రస్తుతం ఈ తరహాలో...

ప్రస్తుతం ప్రతి సీజన్‌లో ప్లేఆఫ్స్‌తో కలిపి 74 మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఆయా జట్లు గెలిచిన టైటిళ్ల సంఖ్య, ఫైనల్, ప్లే ఆఫ్స్ చేరిన సంఖ్య ఆధారంగా 10 జట్లకు సీడింగ్ ఇచ్చి రెండు గ్రూప్‌లుగా విభజించారు. ఒకే గ్రూప్‌లో ఉన్న జట్ల మధ్య రెండేసి మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ప్రత్యర్థి గ్రూప్‌లో తమతో సమానంగా ఉన్న జట్టుతో రెండుసార్లు... మిగతా జట్లతో ఒకసారి తలపడుతున్నాయి. ఉదాహరణకు ఈసారి ముంబయి ఇండియన్స్, ఆర్సీబీ వేర్వేరు గ్రూప్‌ల్లో ఉండటంతో ఒకే సారి తలపడ్డాయి. ముంబయి, సీఎస్కే వేర్వేరు గ్రూప్‌ల్లో ఉన్నా.. సేమ్ సీడింగ్ (ర్యాంకు) ఉండటంతో రెండు మ్యాచ్‌ల్లో తలపడ్డాయి.

ఐపిఎల్‌లో నేడు

ఢిల్లీ క్యాపిటల్స్ x కోల్‌కతా నైట్‌రైడర్స్
వేదిక: ఢిల్లీ; రాత్రి 7.30గం॥లకు

పోర్టు నిర్మాణ పనుల గురించి వివరాలు తెలుసుకుంటున్న మంత్రులు

2026 జూన్ నాటికి బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్ పూర్తి

- మంత్రులు బిసి జనార్దన్‌రెడ్డి, కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

బందరు పోర్టు, ఫిషింగ్ హార్బర్లను వచ్చే ఏడాది జూన్ నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. గేట్ వే ఆఫ్ అమరావతిగా బందరు పోర్టు అభివృద్ధి చెందుతుందన్నారు. మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల నారాయణ, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీలతో కలిసి బందరు పోర్టును సోమవారం పరిశీలించారు. అనంతరం హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్‌లతో కలిసి గిలకలదిండి ఫిషింగ్ హార్బన్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. పోర్టు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మారిటైం బోర్డు ద్వారా పోర్టు పనులను సమీక్షిస్తున్నామని చెప్పారు. 2026 జూన్ నాటికి పోర్టును అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాలుగు బెర్త్‌లు, జాతీయ రహదారి అనుసంధానం పనులు 40 శాతం పూర్తయ్యాయని చెప్పారు.

చైన్నై, ముంబయి నగరాలు పోర్టు సిటీలుగా అభివృద్ధి చెందాయని, ఆ తరహాలోనే రాష్ట్ర రాజధానికి సమీపంలోని బందరు పోర్టు సైతం గేట్‌వే ఆఫ్ అమరావతిగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. గిలకలదిండి ఫిషింగ్ హార్బర్ పనులు 58 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. పోర్టు అనుబంధ పరిశ్రమలకు బందరులో అవసరమైన భూములు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

కార్మికుల విషయంలో హైకోర్టు తీర్పు హర్షనీయం

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రమాదవశాత్తూ మరణించిన యుజిడి కార్మికులకు రూ.30 లక్షలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడంపై ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు సోమవారం ప్రకటన విడుదల చేశారు. విజయవాడ కార్పొరేషన్ యుజిడి విభాగంలో పనిచేస్తున్న మాణిక్యాలరావు ప్రమాదవశాత్తూ డ్రెయినేజీలో కొట్టుకుపోయి మరణించిన ఘటనలో కార్మికులు పోరాడితే నగరపాలక సంస్థ కేవలం రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుందని తెలిపారు. 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేద న్నారు. ఈ నేపథ్యంలో మాణిక్యాలరావు కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా, విచారణ చేపట్టిన కోర్టు మాణిక్యాలరావుకే కాకుండా ఇప్పటి వరకూ ఈ విధంగా మరణించిన కార్మికుల వివరాలు సేకరించి, వారందరికీ రూ.30 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని పురపాల కశాఖ కమిషనర్‌ను ఆదేశించడం హర్షనీయమన్నారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సునీల్ కుమార్ సస్పెన్షన్ 4 నెలలు పొడిగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిఐడి మాజీ చీఫ్ సునీల్‌కుమార్ సస్పెన్షన్ గడువును ప్రభుత్వం మరో నాలుగు నెలలు (2025 ఆగస్టు 28 వరకు) పొడిగించింది. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. తాజాగా రివ్యూ కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది. అఖిల భారత సర్వీసు నిబంధనల ఉల్లంఘన అభియోగంపై సునీల్ కుమార్‌పై వేటు పడింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అనుమతి లేకుండా పలుసార్లు విదేశాలకు వెళ్లినట్లు ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఒకట్రెండు సందర్భాల్లో అనుమతులు పొందినా, ఆ దేశాలకు కాకుండా వేరే దేశాలకు వెళ్లినట్లు కూటమి ప్రభుత్వం గుర్తించింది.

ముక్కోణపు సిరీస్‌లో భాగంగా నేడు భారత మహిళల జట్టు దక్షిణాఫ్రికాతో పోటీకి సిద్ధమైంది. ఆతిథ్య శ్రీలంక మహిళలతో ఆదివారం జరిగిన తొలి పోరులో హర్మన్‌ప్రీత్ సేన 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. శ్రీలంక జట్టు 38.1ఓవర్లలో 147పరుగులకు ఆలౌట్ కాగా.. భారతజట్టు 29.4ఓవర్లలో మంధాన(43) వికెట్ కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఈ క్రమంలో దక్షిణాఫ్రికాతో మంగళవారం జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు గెలుపే లక్ష్యంగా బరిలో దిగుతోంది.

శ్రీజేశ్, సత్యపాల్, అశ్విన్‌కు పద్మశ్రీ అవార్డులు ప్రదానం

న్యూఢిల్లీ: టీమిండియా మజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌తోపాటు హాకీ గోల్ కీపర్ పిఆర్ శ్రీజేష్, పారా అథ్లెటిక్స్ కోచ్ సత్యపాల్ సింగ్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో జరిగింది. భారత క్రికెట్‌కు అందించిన సేవలకు గాను అశ్విన్‌కు ఈ అరుదైన గౌరవం లభించింది.

నిరాశపరిచిన భారత షట్లర్లు
సుదీర్మన్ కప్‌లో 1-4తో డెన్మార్క్ చేతిలో ఓటమి



హాంగ్జౌ(చైనా): సుదీర్మన్ కప్‌లో భారత షట్లర్లకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రూప్-డిలో ఉన్న భారత జట్టు 1-4తేడాతో డెన్మార్క్ చేతిలో ఓటమిపాలైంది. సింగిల్స్‌లో లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్, పివి సింధు ఓటమిపాలవ్వగా.. ఈ గ్రూప్‌లో భారత్‌తోపాటు ఇండోనేషియా, డెన్మార్క్, ఇంగ్లండ్ జట్లు ఉన్నాయి. ప్రతి గ్రూప్ నుంచి రెండుజట్లు నాకౌట్‌కు చేరనున్నాయి. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల-తానీసా కాస్ట్రో జంట 13-21, 14-21తో జోఫ్ట్-మాజిలోడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత హెచ్ఎస్ ప్రణయ్ 15-21, 16-21తో ఆంటోన్సెన్ చేతిలో, పురుషుల డబుల్స్‌లో కరుణాకరణ్-రేతినసబ్బతి చేతిలో 7-21, 4-21తో చిత్తుగా ఓడారు. దీంతో భారత్ 0-3తో మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఆ తర్వాత జరిగిన మహిళల సింగిల్స్‌లో పివి సింధు 20-22, 21-23తో పోరాడి కజెడెర్ట్ చేతిలో ఓటమిపాలవ్వగా... ఐదో, చివరి గేమ్ మహిళల సింగిల్స్‌లో తానీసా కాస్ట్రో-మిశ్రా జంట 21-13, 21-18తో విజయం సాధించారు. మంగళవారం జరిగే రెండో లీగ్‌లో భారతజట్టు పటిష్ట ఇండోనేషియాతో తలపడనుంది. ఇదే గ్రూప్‌లో ఉన్న ఇండోనేషియా 5-0తో ఇంగ్లండ్‌ను ఓడించి ఈ గ్రూప్‌లో టాప్‌గా నిలిచింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68